# శంకరమఠంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక పూజలు

## -పూజా లో పాల్గొన్న డిప్యూటీ మేయర్



సికింద్రాబాద్, అక్టోబర్ 28 (ప్రజా జ్యోతి) : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు డిప్యూటీ మేయర్ శ్రీలత రెడ్డి నల్లకుంటలోని శంకరమఠాన్ని సందర్శించి గణపతి, శారదాంబ, చంద్రమౌళీశ్వర స్వామి, ఆదిశంకరాచార్యుల ఆలయాలలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా శృంగేరి శారదా పీఠాధిపతి జగద్గురువు శ్రీశ్రీశ్రీ విధుశేఖర

వివరాలు 5లో..

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
బుధవారం 29, అక్టోబర్ 2025
www.prajajyothinews.com



# చిత్తడి దారులతో అవస్థలు

## బురద మాయంగా రహదారి జారిపడి గాయాల పాలవుతున్న వాహనదారులు పట్టించుకోని అధికారులు

షీరాబాద్ అక్టోబర్ 28 ప్రజా జ్యోతి
కర్ణాటక సరిహద్దు ఉన్న మారుమూల మండల కేంద్రంలో బురద మాయంగా రహదారి జారిపడి గాయాల పాలవుతున్న వాహనదారులు ఆందోళనలో మండల ప్రజలు పట్టించుకోని అధికారులు వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం బషీరాబాద్ టు కరణ్ కోట్ డబుల్ రోడ్డు 30 కోట్ల నిధులతో శంకుస్థాపనలు చేయడం జరిగింది మండల కేంద్రంలో నెల రోజుల క్రితంసేవాలాల్ విగ్రహం నుంచి పోచమ్మ గుడి వరకు సిసి రోడ్ వేస్తామని సేవాలాల్ విగ్రహం నుండి టెలిఫోన్ భవనం దగ్గర హిటాచితో రోడ్డునుతవ్వేశారు త్రవ్వేసిన దానిలో మొరం వేశారు కానీ అక్కడ పైపులైన్ లీకేజీ రోడ్ అంతా చిత్తడిగామారి వాహనదారులకు వెళ్లడానికి ఇబ్బందిగా ఏర్పడింది బురుద మాయంగా మారి జారి పడి గాయాల పాలవుతున్నారు. జీవన్గి, క్యాద్గిర, గంగ్వార్

వివరాలు 10లో.

# బోయిన్‌పల్లి మార్కెట్ వద్ద చెత్త తొలగిస్తున్న సిబ్బంది

## ప్రజా జ్యోతి వార్తకు స్పందన

బోయిన్ పల్లి,అక్టోబర్ 28 (ప్రజా జ్యోతి):ప్రజా జ్యోతి లో ప్రచురితమైన వార్తకు స్పందించిన కంటోన్మెంట్ అధికారులు బోయిన్‌పల్లి మార్కెట్ పరిసర ప్రాంతంలో గత కొన్ని రోజులుగా చేత చెదారం పేరుకుపోయింది రహదారులపై



4లో..

## సమాజమే కుటుంబంగా శాంతి భద్రతలే

# లక్ష్యంగా పోలీసుల విధులు

వనస్థలిపురం ఏసిపి కాశిరెడ్డి
వనస్థలిపురంలో ఘనంగా పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు




2లో..

# సమాజమే కుటుంబంగా శాంతి భద్రతలే లక్ష్యంగా పోలీసుల విధులు

## వనస్థలిపురం ఏసిపి కాశిరెడ్డి వనస్థలిపురంలో ఘనంగా పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు




**అబ్దుల్లాపూర్ మెట్టు అక్టోబర్ 28 (ప్రజాజ్యోతి)** జన హితం కోసం ప్రాణాలు పణంగా పెట్టే కర్తవ్యం పోలీస్,తనకన్నా తన కుటుంబం కన్నా జనం కోసం తపించే తపనే పోలీస్,కర్తవ్య దీక్షలో ప్రాణాలను తృణప్రాయంగా త్యజించిన పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ రాచకొండ కమిషనరేట్ వనస్థలిపురం పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వనస్థలిపురం ఏసిపి కాశిరెడ్డి విచ్చేసి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వనస్థలిపురం ఇన్స్పెక్టర్ మహేష్ గౌడ్,హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి. నాగరాజు గౌడ్, మీర్పేట్ ఇన్స్పెక్టర్ శంకర్, పోలీస్ స్టేషన్ సిబ్బందితో కలసి వనస్థలిపురం పోలీస్ స్టేషన్ నుండి గురుద్వార్ రోడ్డు రోడ్డులో రైతు బజార్ గణేష్ టెంపుల్ మీదుగా భారీ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు అమరవీరుల త్యాగాలను నెమరు వేసుకుంటూ వారికి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా వనస్థలిపురం ఏసిపి కాశిరెడ్డి మాట్లాడుతూ 1959 సంవత్సరంలో అక్టోబర్21 భారత్ చైనా సరిహద్దులో లడక్ అనే ప్రాంతంలో సిఆర్ పిఎఫ్ జవాన్లు విధినిర్వహణలో ఉండగా,ఒక్కసారిగా వందల సంఖ్యలో చైనా దళాలు భారత భూభాగంలోకి చొచ్చుకొని రావడంతో విధి నిర్వహణలో ఉన్న పదిమంది జవానులు తమ చివరి రక్తం బొట్టు వరకు పోరాడి విజయం సాధించారన్నారు. వారి త్యాగాలను నెమరు వేసుకుంటూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. ప్రపంచమంతా నిద్రలో ఉంటే కంటిమీద కునుకు రానివ్వనిది, శాంతి భద్రతలను కాపాడేది ఎండనక వాననక రాత్రి అనక పగలనకా పండుగలు పబ్బాలకు దూరంగా ఉంటూ ప్రజలకు రక్షణ కల్పించేది రక్షక బటులన్నారు. ప్రజల కోసమే జీవించి ప్రజల కోసమే మరణించే పోలీసుల త్యాగానికి గుర్తింపు అమరవీరుల సంస్మరణ దినోత్సవం అన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు ఖాయం

## - రహమత్ నగర్ బూత్ కోఆర్డినేటర్ గాదె శివ చౌదరి



**కూకట్ పల్లి, అక్టోబర్ 28 (ప్రజా జ్యోతి) :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు ఖాయమని రహమత్ నగర్ బూత్ కోఆర్డినేటర్, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు గాదె శివ చౌదరి అన్నారు. మంగళవారంజూబ్లీహిల్స్ ఎన్నికలలో భాగంగా రహమత్ నగర్ డివిజన్ లో నవీన్ యాదవ్ కోసం రహమత్ నగర్ బూత్స్ కోఆర్డినేటర్, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు గాదె శివా చౌదరి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గాదె శివ చౌదరి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను, అభివృద్ధి, సంక్షేమాలు జనంలోకి తీసుకువెళ్లాలని అన్నారు. ఎస్సీ వర్గీకరణ, బీసీలకు 42% రిజర్వేషన్లు మరవవద్దని, ప్రభుత్వం ఇప్పటికే 150 కోట్లు పైగా అభివృద్ధి కార్యక్రమాలకు జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో శ్రీకారం చుట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం అని ఇంటింటి ప్రచారంలో బూత్ ఏజెంట్లకు, ఓటర్లకు యువ నాయకుడు శివ చౌదరి వివరించారు. ఓడిపోయే పార్టీలకు ఓట్లు వేసి ఓటు వృధా చేసుకోవద్దని, జూబ్లీహిల్స్ లో అభివృద్ధి జరగాలంటే, కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ ను గెలిపించాలని శివ చౌదరి కోరారు.



# ఆంధ్రజ్యోతి పత్రిక లో 42% రిజర్వేషన్ విరుద్ధ వార్తలకు తెలంగాణ రాజాధికార పార్టీ నేతల ఘాటైన ఖండన

## - ఆంధ్రజ్యోతి పేపర్ చించిన నేతలు

**సికింద్రాబాద్, అక్టోబర్ 28 (ప్రజా జ్యోతి)** తెలంగాణ లో బీసీల కు 42 % శాతం రిజర్వేషన్ ల పై ఆంధ్రజ్యోతి పత్రిక లో ప్రచురిత అబద్ధ వార్తలను తెలంగాణ రాజాధికార పార్టీ రాష్ట్రప్రధాన కార్యదర్శి వేములవాడ మదన్ మోహన్ చారి ఖండించారు. ఏబీఎన్%–%ఆంధ్రజ్యోతి రాధాకృష్ణ పాత విషపు ప్రచారాలన్ని ప్రజలు మర్చలేదని గుర్తు చేస్తూ, ఇప్పుడు దళితులు బీసీ రిజర్వేషన్ కి వ్యతిరేకంగా ఉన్నట్టుగా రాతలు రాయటం ద్వారా బీసీ ఐక్యతను దెబ్బతీయాలని ప్రయత్నిస్తున్నారని ఆయన ఆరోపించారు . తెలంగాణ రాజాధికార పార్టీ నేతలు రాళ్లబండి విష్ణు కుమార్, పులోజ్ అశోక్ చారి, సామనపల్లి బాలా చారితో కలిసి, రాష్ట్ర అధ్యక్షుడు తీన్మార్ మల్లన్న ఆధ్వర్యంలో బీసీల ఏకీకరణ కోసం పోరాటం కొనసాగుతుందని బీసీల కు రాజాధికారం వచ్చినంత వరకు ఈ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా వ్యతిరేక వార్తలు రాసిన ఆంధ్రజ్యోతి ఏబీఎన్ పత్రిక ను చింపి పరేశారు, భవిష్యత్తులో ఇలాంటి వార్తలు రాస్తే, తెలంగాణ రాష్ట్ర బీసీలు అందరు కలిసి మీ పేపర్ కు, మీ టీవీ ఛానల్ తగిన విధంగా తెలంగాణ రాష్ట్ర బీసీలు బుద్ధి చెప్తారని హెచ్చరించారు.



# ఆర్సీపీఎల్ తో సాంప్రే లిమిటెడ్ తయారీ ఒప్పందం

SAMPRE
Sampre Nutrition Limited

**హైదరాబాద్, అక్టోబర్ 28 (ప్రజా జ్యోతి) :** ప్రముఖ మిఠాయి తయారీదారు అయిన సాంప్రే న్యూట్రిషన్స్ లిమిటెడ్, న్యూట్రాస్యూటికల్, ఆహార ఉత్పత్తుల తయారీ, సరఫరా కోసం ఈనెల 8న రిలయన్స్ కన్స్యూమర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్(ఆర్సీపీఎల్)తో తయారీ ఒప్పందాన్ని కుదుర్చుకుందని సాంప్రే న్యూట్రిషన్స్ లిమిటెడ్ సంస్థ ప్రతినిధులు మంగళవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాటాడుతూ ఈ ఒప్పందం 3 ఏళ్ల వ్యవధిలో ఏటా సుమారు రూ. 12 నుండి 15 కోట్ల వ్యాపారాన్ని ఉత్పత్తి చేస్తుందని అన్నారు. తద్వారా కంపెనీ ఆదాయాలకు గణనీయంగా దోహద పడు తుందని అన్నారు. దాని న్యూట్రాస్యూటికల్, ఆహార ఉత్పత్తి కార్యకలాపాలకు మద్దతు ఇస్తుందన్నారు. ఈ ఒప్పందం ప్రకారం ఎస్ఎన్ఎల్ తదుపరి అమ్మకం, పంపిణీ కోసం ఆర్సీపీఎల్ యొక్క స్పెసిఫికేషన్లు, నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ఆర్సీపీఎల్ కు మిఠాయి ఉత్పత్తులను(హార్డ్–బాయిల్డ్ కన్ఫెక్షనరీలు, లాలీపాప్‌లు, టాఫీలు మొదలైనవి) తయారు చేసి, ప్యాక్ చేసి సరఫరా చేస్తుందని తెలిపారు.

# తీరనున్న తాండవాసుల కష్టాలు


## బీటీ రోడ్డు పనులకు నిధులు మంజూరు. ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన మాజీ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి



**కేశంపేట అక్టోబర్ 28 (ప్రజా జ్యోతి)** కేశంపేట మండల పరిధిలోని నాగూర్లగడ్డ తండాకు బీటీ రోడ్డు వేయాలని తండావాసులు గత కొన్ని సంవత్సరాల నుండి ప్రభుత్వాల ను కోరుతున్న ఫలితం లేకపోయింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కేశంపేట మాజీ సర్పంచ్ ఎన్నం శ్రీధర్ రెడ్డి చొరవతో ఎమ్మెల్యే విర్లపల్లి శంకర్ దృష్టికి తీసుకుపోయాడు తక్షణమే ఆయన స్పందించి కోటి నలభై ఏడు లక్షల రూపాయలు మంజూరు చేశారు. ఆర్ అండ్ బి రోడ్డు నుండి తండాకు బీటీ రోడ్డు నిర్మాణం మంజూరు కావడంతో తాండావాసులు హర్షం వ్యక్తం చేశారు. గిరిజనులు ఎంతో కాలం నుండి ఎదురుచూస్తున్న వారి చిరకాల కోరిక నెరవేరనుండడంతో ఎమ్మెల్యే శంకర్ కు సీనియర్ నాయకులు శ్రీధర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# పార్టీలకు ఇచ్చిన స్థలాల వివరాలు తెలపండి

## టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు బక్కని నర్సింహులు




**హైదరాబాద్** తెలంగాణ రాష్ట్ర విభజన తర్వాత రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని రాజకీయ పార్టీలకు కార్యాలయాల నిర్మాణాల కొరకు స్థలం కేటాయిస్తున్నట్లుగా ప్రకటన చేసింది. బీఆర్ఎస్ ప్రభుత్వం వారి పార్టీకి సంబంధించిన జిల్లాల వారీగా కార్యాలయాల నిర్మాణాల కొరకు స్థలం కేటాయించినట్లుగా సమాచారం ఉన్నది. కావున దయచేసి తెలంగాణ రాష్ట్రంలో 10 సంవత్సరాల వ్యవధిలో ఏఏ రాజకీయ పార్టీలకు, జిల్లాల వారీగా ప్రభుత్వ స్థలాన్ని కేటాయించిన వివరాలను ఇవ్వవలసిందిగా కోరుచున్నామని తెలంగాణ భూ పరిపాలన ప్రధాన కమిషనర్‌కు టిడిపి పోలీట్ బ్యూరో సభ్యుడు బక్కని నర్సింహులు దరఖాస్తు చేశారు.

# పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలి

**- బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో నేడు కలెక్టరేట్ ముట్టడి**
**- విజయవంతం చేయాలని పిలుపునిచ్చిన బిఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యశ్వంత్ కుమార్**



**కూకట్ పల్లి, అక్టోబర్ 28 (ప్రజా జ్యోతి) :** రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో నేడు నిర్వహించ నున్న కలెక్టరేట్ల ముట్టడిని విజయ వంతం చేయాలని బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి యశ్వంత్ కుమార్ పిలుపుని చ్చారు. బకాయిలు అందక విద్యార్థులు, కళాశాలల యాజమాన్యాలు, అధ్యాప కులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన గత 22 నెలలుగా బకాయిలు విడుదల చేయలేదని మండిపడ్డారు. ఈ పరిస్థితుల్లో యాజమాన్యాలు, కళాశాలలను నడపలేని స్థితికి చేరుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కీలకమైన విద్యాశాఖ మంత్రిగా వ్యవహరిస్తున్న ముఖ్య మంత్రి రేవంత్రెడ్డి పట్టించుకోవడం లేదని ధ్వజమెత్తారు. కళాశాలల నిరవధిక బంద్ పాటిస్తామని కళాశాలల యాజమాన్యాలు ప్రకటిస్తే, రూ. 600 కోట్లు దసరాకు విడుదల చేస్తామని హామీ ఇచ్చి, దీపావళి వెళ్లిపోయినా ఆ నిధుల విడుదల చేయలేదన్నారు. బకాయిలు విడుదల కోసం కలెక్టరేట్లను ముట్టడిస్తామని తెలిపారు.

# ఉపాధ్యాయ సమస్యలపై పోరాడుతాము

**బాపూజీ నగర్ ప్రాథమిక పాఠశాల లో తిరుమలగిరి మండల ఉపాధ్యాయుల జేఏసీ సమావేశం లో పాల్గున్న ఉపాధ్యాయులు**



**బోయినపల్లి ,అక్టోబర్ 28. (ప్రజాజ్యోతి ):** మండలంలోని పాఠశాలల ఉపాధ్యాయ సమస్యలపై పోరాడతామని సంఘం బలోపేతమునకు కృషి చేస్తామని హైదరాబాద్ జిల్లా ఉపాధ్యాయుల జేఏసీ ప్రధాన కార్యదర్శి పి.రామసుబ్బారావు అన్నారు. బోయినపల్లి బాపూజీ నగర్ ప్రాథమిక పాఠశాల లో రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం అద్వర్యం లో తిరుమలగిరి మండల ఉపాధ్యాయుల సర్వ సభ్య సమావేశం మంగళవారం జరిగింది. ఈ సమావేశమునకు జిల్లా ప్రధాన కార్యదర్శి పి.రామసుబ్బారావు , రాష్ట్ర కార్యదర్శి జి.షద్రక్ సభ్యుల ఆహ్వానం మేరకు హాజరు అయ్యారు. ఈ సందర్భంగా సభ్యులకు పలు సూచనలు సలహాలను ఇచ్చారు అంతేకాకుండా తమ సమస్యల పరిష్కారానికి ప్రణాళికలను రూపొందించారు. ఈ సందర్భంగా రామసుబ్బారావు మాట్లాడుతూ మండలంలో ఉపాధ్యాయ డెప్యూటేషన్ లు అలాగే రావాల్సిన డి ఏ బకాయిలు గురించి చర్చించారు. షద్రక్ మాట్లాడుతూ పి ఆర్ సి , బకాయిలు గురించి,పాఠశాలల సమస్యలపై దిశా నిర్దేశం చేసారు అనంతరం నూతన కార్యవర్గమును ఎన్నుకోవడం జరిగింది. మండల అధ్యక్షులుగా బి. రవికాంత్ రెడ్డి , కార్యదర్శిగా కె. హరనాథ వర్మ కోశాధికారిగా కె.సరోజ ఏకగ్రీవంగా ఎన్నిక కాబడ్డారు. ఈ క్రమం లో నూతనంగా ఎంపికైన సభ్యులతో సంగం బలోపేతమునకు కృషి చేస్తామని వారితో ప్రతిజ్ఞ చేశారు.

# బ్రెయిన్ డెడ్ అయిన ఓ వ్యక్తి అవయవాలు దానం



**శేరిలింగంపల్లి, అక్టోబర్ 28 (ప్రజాజ్యోతి):** ఓ వ్యక్తి బ్రెయిన్ డెడ్ జరిగి అవయవాలు దానం చేసిన సంఘటన చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది చందానగర్ పోలీసులు. ఏస్ ఐ ఆంజనేయులు తెలిపిన వివరాల ప్రకారం....సంగారెడ్డి జిల్లా తెల్లాపూర్ జేపీ నగర్ కు చెందిన సామల పాపిరెడ్డి బీ ఏచ్ ఈ ఎల్ కంపెనీలో కాంట్రాక్టు ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. ఇతనికి భార్య సామల లత, కుమారుడు నీరజ్ రెడ్డి, కుమార్తె కీర్తన లు ఉన్నారు. అయితే ఈ నెల 25వ తేది శనివారం జేపీ నగర్ నుంచి సాధన స్కూల్ మీదుగా బీహెచ్ఈఎల్ కంపెనీ కి హొండా యాక్టీవ్ (టి ఎస్15 ఈ యు 1346) వెళ్తున్న సందర్భంగా స్కూల్ ముందు రాగానే నల్లగండ్ల నుంచి ఆపచే బైక్ (టి ఎన్ 07 బిహెచ్5172) వచ్చి వెనకాల నుంచి ఢీ కొట్టింది. దీంతో హొండా యాక్టీవ్ పై ఉన్న పాపి రెడ్డి ఎగిరి కింద పడడంతో తలకు తీవ్రంగా గాయాలతో పాటు చేతికి, కాలికి దెబ్బలు తగిలాయి. వెంటనే స్థానికులు దెగ్గరలో ఉన్న సిటిజెన్ హాస్పిటల్ కు తరలించారు. రెండు రోజులు చికిత్స పొందుతూ సోమవారం రాత్రి బ్రెయిన్ డెడ్ అయినట్లు వైదులు ధ్రువీకరించారు. ఈ మేరకు చందానగర్ పోలీసులకు సమాచారం అందించారు. హుటాహుటిన ఏస్ ఐ ఆంజనేయులు సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. కేసు నమోదు చేసుకొని దంర్యాప్తు చెప్పుటారు. అవయవాలు దానం రోడ్డు ప్రమాదంలో గాయలై బ్రెయిన్ డెడ్ అయినా పాపి రెడ్డి అవయవాలు దానం చేయాలనీ మృతుడు కుటుంబ సభ్యులు నిర్ణయం తీసుకోవడంతో వైద్యులకు తెలియజేసారు. అవయవాలు దానం చేయడం వల్ల కొన్ని ప్రాణాలు కాపాడుతున్నందుకు డాక్టర్స్ తో పాటు తెల్లాపూర్ గ్రామ ప్రజలు హార్షం వ్యక్తం చేసారు.

## పోలీస్ స్టేషన్ లో డ్రగ్స్, సైబర్ నేరాల పై అవగాహన కార్యక్రమం

**సికింద్రాబాద్, అక్టోబర్ 28 (ప్రజా జ్యోతి) :** బన్సీలాల్ పేట పరిధిలోని పొట్టి శ్రీరావ ఖలు నగర్‌లో వరకు డ్రగ్స్, సైబర్ నేరాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గాంధీనగర్ పోలీస్ స్టేషన్‌కు చెందిన ఎస్‌ఐ హరీశ్ ప్రజలకు, విద్యార్థుల కు మాదకద్రవ్యాల ప్రమాదాలు, డయల్ 100, సైబర్ నేరాల నివారణకు ఉపయోగపడే 1930 హెల్ప్‌లైన్ ప్రాధాన్యతపై వివరించారు. హైదరాబాద్ లో సైబర్ నేరం జరిగిన వెంటనే స్పందించాల్సిన “గోల్డెన్ అవర్” ప్రాముఖ్యతను వారికి తెలియజేశారు. ప్రజలతో సమన్వయం కోసం స్థానిక వాట్సాప్ గ్రూప్‌లో ఐదుగురిని కొత్తగా చేర్చారు. మొత్తం 40 మంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు తెలిపారు.



## సూర్య నగర్ కాలనీలో త్వరలో సిసి రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభం



**అబ్దుల్లాపూర్ మెట్టు అక్టోబర్ 28 (ప్రజాజ్యోతి)** హయత్ నగర్ డివిజన్ పరిధిలోని సూర్య నగర్ కాలనీ ఫేస్ 1 లో నూతనంగా చేపట్టబోయే సిసి రోడ్లు నిర్మాణ పనులు త్వరలో ప్రారంభించడం జరుగుతుందని హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి అన్నారు. కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి సూర్య నగర్ కాలనీ ఫేస్ 1 అధ్యక్షుడు అనంతల వెంకటేష్ గౌడ్, కాలనీవాసులతో కలిసి లెవెల్స్ పరిశీలించడం జరిగింది, ఈ కార్యక్రమంలో బిజెపి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి భాస్కర్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## నవీన్ యాదవ్ ను భారీ మెజార్టీతో గెలిపించండి



**అబ్దుల్లాపూర్ మెట్టు అక్టోబర్ 28 (ప్రజా జ్యోతి)** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల బరిలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలో నిలిచిన నవీన్ యాదవ్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని టిపిసిసి రాష్ట్ర నాయకులు కొత్త కురుమ శివకుమార్ జూబ్లీహిల్స్ నియోజకవర్గం ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గం పరిధిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ తో కలిసి ఆయన ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్త కుర్మ శివకుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే జూబ్లీహిల్స్ నియోజకవర్గం అభివృద్ధి సాధ్యమన్నారు. నవీన్ యాదవ్ ను భారీ మెజార్టీతో గెలిపించి అసెంబ్లీకి పంపించాలని ఓటర్ల కు విజ్ఞప్తి చేశారు.

## పోలీస్ అమరవీరులకు జోహార్లు

**పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా పోలీసుల సైకిల్ ర్యాలీ**




**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** వనస్థలిపురం పోలీస్ శాఖ వారు నిర్వహించినటువంటి పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా మంగళవారం నాడు పోలీస్ స్టేషన్ నుండి గురుద్వార్ రైతు బజార్ గణేష్ టెంపుల్ మీదుగా సైకిల్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. అధికారులు ఏసీపీ వనస్థలిపురం పి కాశిరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరైనారు వీరితో పాటు వనస్థలిపురం ఇన్స్పెక్టర్ మహేష్ మీర్పేట్ ఇన్స్పెక్టర్ శంకర్ హయత్ నగర్ ఇన్స్పెక్టర్ నాగరాజు డివిజన్ ఎస్ఐలు కానిస్టేబుల్ హొంగార్డ్స్ పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా పోలీస్ వారు మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల త్యాగాలు చిరస్మానియామని, ప్రతి ఒక్కరు వారి సేవలను స్మరించుకోవాలని అన్నారు. పోలీస్ అమరవీరులు దేశానికి చేసిన త్యాగాలు మరువలేనివని ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో యువకులు విద్యార్థిని విద్యార్థులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు

# పెండింగ్ బకాయిల కోసం కదం తొక్కిన విద్యార్థులు

- ఏబీవీపీ ఆధ్వర్యంలో జాతీయ రహదారిపై ధర్నా
- పెండింగ్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి
- శంషాబాద్ విభాగ్ కన్వీనర్ కళ్లెం సూర్యప్రకాష్







**చేవెళ్ల అక్టోబర్ 28(ప్రజా జ్యోతి):** పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఏబీవీపీ శంషాబాద్ విభాగ్ కన్వీనర్ కళ్లెం సూర్యప్రకాష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో పెండింగ్ బకాయిల కోసం చేవెళ్ల ఏబీవీపీ నగర శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులు జాతీయ రహదారిపై ధర్నా నిర్వహించారు. రహదారిపై ధర్నా నిర్వహించడంతో భారీ ట్రాఫిక్ జామ్ నెలకొంది. అనంతరం ధర్నా చేస్తున్న విద్యార్థులను పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా శంషాబాద్ విభాగ్ కన్వీనర్ సూర్య ప్రకాష్ మాట్లాడుతూ... రాష్ట్రంలో విద్యారంగ సమస్యలతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్న రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకుండా వ్యవరిస్తుందని మండిపడ్డారు. పేద విద్యార్థులకు ఎంతో ఉపయోగపరంగా ఉండే ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ విడుదల చేయకపోవడంతో ప్రైవేట్ కళాశాలలో ఫీజుల కోసం విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటివరకు 8500 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ తో పెండింగ్ ఉందని ప్రభుత్వం విద్యార్థులకు ఇచ్చిన హామీలు విద్యారంగ సమస్యలను పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయి అన్నారు. సంక్షేమ హాస్టళ్లకు పక్కా భవనాలు నిర్మించాలని కోరారు. విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని పెండింగ్ బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేస్తూ రాబోయే రోజుల్లో విద్యా వ్యవస్థ నిర్లక్ష్యం చేస్తే మరో ఉద్యమానికి శ్రీకారం చుడతమని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. స్కాలర్షిప్ అనేది మీది ఇచ్చే బిక్ష కాదు అది మా హక్కు అని పెండింగ్ బకాయిలు విడుదల చేయకపోతే అసెంబ్లీని ముట్టడిస్తామని మంత్రులను ఎమ్మెల్యేలను అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ జిల్లా కన్వీనర్ దారా పవన్ కళ్యాణ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహిపాల్, చందు, వివేకానంద, హరికృష్ణ ఆకాష్ వెంకటేష్ నరేష్ శివ రాజేశ్వరి, ఈశ్వర్, మణిదీప్, వివిధ కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఓసి చెక్కును ఎల్బిన్ కు అందజేసిన ఎమ్మెల్యే శ్రీ గణేష్



**బోయిన్పల్లి అక్టోబర్ 28 (ప్రజా జ్యోతి):** బోయిన్ పల్లి కంసారీ బజార్కు చెందిన ఎల్బిన్ వైద్య చికిత్స ఖర్చుల కోసం ప్రభుత్వం తరఫున మంజూరైన రూ. 2 లక్షల ఎల్ ఓ సి ను మంగళవారం కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ పార్టీ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గణేష్ మాట్లాడుతూ పేదల ఆరోగ్యం పట్ల రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని, ప్రభుత్వ వైద్యశాలల్లో కూడా ఇప్పుడు అత్యుత్తమ ప్రమాణాలతో వైద్యసేవలు అందుతున్నాయని తెలిపారు.

# శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర కీలకమైనది

### ఎల్బీనగర్ జోన్ డిసిపి బి.అనురాధ



**అబ్దుల్లాపూర్ మెట్టు అక్టోబర్ 28 (ప్రజాజ్యోతి)** తన కుటుంబానికి దూరంగా ఉంటూ సమాజమే తన కుటుంబం గా భావించి శాంతి భద్రతల పరిరక్షణకు పాటుపడేది పోలీసులేనని ఎల్బీనగర్ జోన్ డిసిపి బి. అనురాధ అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవ వారోత్సవాలను పురస్కరించుకొని హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని లక్ష్మారెడ్డి పాలెం మైత్రి కుటీర్ గేటెడ్ కమ్యూనిటీ లో హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి నాగరాజు గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డీసీపీ బి. అనురాధ, అడిషనల్ డీసీపీతో కలసి కార్యక్రమంలో పాల్గొని పోలీసు అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం డిసిపి కాలనీవాసుల సమస్యలను అడిగి తెలుసుకుని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు, ఈ కార్యక్రమంలో హయత్ నగర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది, మైత్రి కుటీర్ గేటెడ్ కమ్యూనిటీ కాలనీవాసులు పాల్గొన్నారు.

# బోయిన్పల్లి మార్కెట్ వద్ద చెత్త తొలగిస్తున్న సిబ్బంది

### ప్రజా జ్యోతి వార్తకు స్పందన





**బోయిన్ పల్లి,అక్టోబర్ 28 (ప్రజా జ్యోతి):**ప్రజా జ్యోతి లో ప్రచురితమైన వార్తకు స్పందించిన కంటోన్మెంట్ అధికారులు బోయిన్పల్లి మార్కెట్ పరిసర ప్రాంతంలో గత కొన్ని రోజులుగా చేత చెదారం పేరుకుపోయింది రహదారులపై వ్యాపారస్తులు వదిలిపెట్టిన బంతిపూలు, కూరగాయల అవశేషాల, వ్యర్థ పదార్థాలను ఎక్కడికక్కడే పడేయడం తో దుర్వాసన వెదజలుతు ఏ ప్రాంతం డంపింగ్ యార్డ్ గా మారింది. దీంతో ఈ సమస్య పైన ప్రజా జ్యోతి పత్రికలలో అధికారుల నిర్లక్ష్యం పేరిట వార్త ప్రచురితమైంది. దీనికి స్పందించిన బోర్డు అధికారులు మంగళవారం ఈ ప్రాంతంని పరిశీలించి పేరుకుపోయిన చెత్త చెదారాన్ని తొలగించి శుభ్రం చేసారు. దింతో స్థానిక వ్యాపారస్తులు ప్రజా జ్యోతి ప్రతినిధికి కృతజ్ఞతలు తెలిపారు.

# శిల్పారామం లో కూచిపూడి నృత్య ప్రదర్శన



**శేరిలింగంపల్లి,అక్టోబర్ 28 (ప్రజాజ్యోతి):** మాదాపూర్ శిల్పారామం లో నిర్వహిస్తున్న గుజరాత్ హ్యాండీక్రాఫ్ట్స్ ఉత్సవ్ 2025 ఎంతో సందడిగా సాగుతుంది. సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా మంగళవారం నిహంత్రి రెడ్డి శిష్య బృందం చే కూచిపూడి నృత్య ప్రదర్శన ఆధ్యంతం అలరించింది. ఝుమ్ ఝుమ్ తనన, గణేశా పంచరత్న,కావడి చిందు,ఒకపరికొకపరి, నమోదేవ,కీర్తన,శ్యామల ,మీనాక్షి,కంజదళయా దాక్షి,ఎంత మాత్రమూ,దేవి చాముండే,కొలువై ఉన్నాడే, బ్రహ్మమొక్కటే,గరుడగమనా, భో శంభో, రామచంద్ర, శివ పంచాక్షరీ స్తోత్రం అంశాలను శ్రీనిధి, సంహిత,పర్ణిక, ఆరాధ్య, తన్వి, రిత్విక, చార్వి, జాహ్నవి,సుదీక్ష, మౌక్తిక,నైనికా, ఇషితా, మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

# ఎన్నికల ప్రచారంలో కంటోన్మెంట్ బీజేపీ నాయకుల జోరు

### బిజెపి పార్టీ అభ్యర్థికి భారీ మెజార్టీ ఇవ్వండి అని ఓటర్లకు విజ్ఞప్తి



**కంటోన్మెంట్ /సికింద్రాబాద్ , అక్టోబర్ 28:** కంటోన్మెంట్ నియోజకవర్గంలోని బీజేపీ నాయకులు యూసుఫ్గూడలోని కృష్ణానగర్ కాలనీలో ఎన్నికల ప్రచార లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ , బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మల్లికార్జున్, మహాకాళి జిల్లా అధికార ప్రతినిధి బి.ఎన్. శ్రీనివాస్ , వార్డు-6 అధ్యక్షుడు ప్రతీక్ జైన్ బీజేపీ కార్యకర్తలు పాల్గొని బిజెపి పార్టీకి ఓటు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు . ప్రజలను కలుసుకుని కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల గురించి వివరించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీజేపీ పార్టీ అభ్యర్థి కి భారీ మెజార్టీని ఇచ్చి, అభివృద్ధికి అవకాశం కల్పించాలని ప్రజలను కోరారు.

# శంకరమఠంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక పూజలు

### -పూజా లో పాల్గొన్న డిప్యూటీ మేయర్





**సికింద్రాబాద్, అక్టోబర్ 28 (ప్రజా జ్యోతి) :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు డిప్యూటీ మేయర్ శ్రీలత రెడ్డి నల్లకుంటలోని శంకరమఠాన్ని సందర్శించి గణపతి, శారదాంబ, చంద్రమౌళీశ్వర స్వామి, ఆదిశంకరాచార్యుల ఆలయాలలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా శృంగేరి శారదా పీఠాధిపతి జగద్గురువు శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతీతీర్థ మహాస్వామి ని ముఖ్యమంత్రి మర్యాద పూర్వకంగా కలిశారు. "ధర్మ విజయ యాత్ర"లో భాగంగా హైదరాబాద్‌కు విచ్చేసిన స్వామి కి సీఎం రేవంత్ రెడ్డి వేములవాడ ఆలయ అభివృద్ధి కార్యక్రమాల వివరాలను తెలియజేశారు. ముఖ్యమంత్రి తో పాటు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య మెగా శిబిరం



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రం లో లయన్స్ క్లబ్ తిరుమలగిరి ఆధ్వర్యంలో లయన్ డా. మురళీధర్ అధ్యక్షన నాలుగు వందలు 400మంది రోగులకు పది మంది స్పెషలిస్ట్ డాక్టర్ లతో మెడికల్ స్క్రినింగ్ చేసి, రక్త పరీక్షలు చేసి, ఉచితంగా మందుల పంపిణి చేసినారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి ఎంఆర్ఓ హరి ప్రసాద్ డాక్టర్స్ ల కు సన్మానం చేసినారు. ఈ కార్యక్రమం లో లయన్స్ క్లబ్ గవర్నర్ లయన్ డా చంద్రశేఖర్ ఆర్యా , లైన్ పూర్వ గవర్నర్ లైన్ డాక్టర్ రాజేందర్ రెడ్డి లైన్ లక్ష్మి నరసింహ రావు ఫస్ట్ వాయిస్ గవర్నర్ లయన్ సుధాకర్ రెడ్డీ లయన్ హరికృష్ణ రెడ్డీ రీసన్ చైర్మన్ తామర షరీష్ జోన్ చైర్మన్ లైన్ నవీన్ గారు లయన్స్ క్లబ్ అధ్యక్షులు డా మురళీధర్ క్లబ్ సెక్రటరీ లయన్ డా రమేష్ నాయక్ క్లబ్ ట్రజరర్ లయన్ బి సుంధర్, క్యాబినెట్ మెంబర్స్ లైన్ డాక్టర్ కోటాచలం లైన్ జలగం రామచంద్రన్ గౌడ్ లైన్ ఇమ్మడి వెంకటేశ్వర్లు లైన్ పద్మా రెడ్డి లైన్ సోమేష్ పూర్వ ప్రెసిడెంట్స్ వివిధ విభాగం డాక్టర్స్, లయన్స్ క్లబ్ సభ్యులు, తదితరులు పాల్గొంటున్నారు

## దుద్దాగు రోడ్డుపై గుంతలు పూడ్చిన యువకులు



**చేవెళ్ల, అక్టోబర్ 28(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మండలం దుద్దాగు లో గ్రామ యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి గ్రామం నుంచి చౌరస్తా వరకు రోడ్డుపై ఏర్పడిన గుంతలను పూడ్చి వేశారు . మంగళవారం కోనపురం రవీందర్ ఆధ్వర్యంలో దొడ్ల శ్రీనివాస్, గూడెం శేఖర్, గూడెం విజయ్ కుమార్ గుంతల్లో మొరం పోయించి జేసీబీ సహాయంతో పనులు పూర్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రోడ్డుపై వెళ్లే వాహనదారులు నిత్యం ప్రమాదాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వం స్పందించి వెంటనే రీ బీటీ చేయించాలని కోరారు. కాగా, తమ గ్రామ యువకులు ముందుకొచ్చి రోడ్డుకు మరమ్మతులు చేయడంపై కృతజ్ఞతలు తెలిపారు.

# జీవో 118 బాధిత కాలనీల వాసుల సమస్యకు త్వరలో శాశ్వత పరిష్కారం

### కాలనీవాసులతో కలిసి సీసీ కెమెరాలను ప్రారంభించిన మధుయాష్కి గౌడ్





**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** బి ఎన్ రెడ్డి నగర్ డివిజన్లో జీవో నం. 118 బాధిత కాలనీవాసులకు రిజిస్ట్రేషన్ల సమస్య పరిష్కారం మూడు నెలల్లో లభించనుందని.. ఇప్పటికే ఈ విషయంపై రెవెన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కలిసి పరిష్కారం పై చర్చించినట్లు టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ పేర్కొన్నారు. బి. యన్. రెడ్డి నగర్ డివిజన్ లోని సౌభాగ్యనగర్, బృందావన్ మిడోస్, ఏపీఆర్ క్రిస్టల్ విల్లాస్, జక్కిడి రామస్వామి కాలనీ, శ్రీనివాస కాలనీ తదితర కాలనీలలో మంగళవారం నాడు మధుయాష్కీ పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి ఎంపీగా ఉన్నప్పుడు విడుదల చేసిన నిధులతో సౌభాగ్య నగర్ కాలనీలో ఏర్పాటుచేసిన సిసి కెమెరాలను మధుయాష్కి ప్రారంభించారు. ఈ సందర్భంగా పలు కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు మాట్లాడి తమ సమస్యలను వివరించారు. డ్రైనేజీ ట్రంక్ లైన్, రోడ్ల నిర్మాణాలు చేపట్టాలని, వరద నీటి సమస్యలను తీర్చాలని కోరారు. అనంతరం సౌభాగ్య నగర్ కాలనీలో వివిధ కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మధుయాష్కి మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలకు ముందు నియోజకవర్గంలో అన్ని సమస్యలు పరిష్కారం అయ్యాయని గోడలకు పోస్టర్లు అంటించిన ఎమ్మెల్యే ఓట్లు వేయించుకున్నాడని, కానీ కాలనీలలో రోడ్లు, డ్రైనేజీ తదితర సమస్యలు ఎక్కడివక్కడే ఉన్నాయని పేర్కొన్నారు. గెలుపోటములతో సంబంధం లేకుండా ఎల్బీనగర్ నియోజకవర్గం లో అభివృద్ధి పనులు చేపడుతున్నామని వివరించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎల్బీనగర్ నియోజకవర్గం లో రూ. 200 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. బి. ఎన్. రెడ్డి నగర్ డివిజన్లోని శివారు కాలనీలకు డ్రైనేజీ రోడ్ల సమస్యను పరిష్కరించేందుకు తగిన చర్యలు చేపడతామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ప్రత్యేక నిధులు మంజూరు చేయిస్తామని పేర్కొన్నారు. బి. యన్. రెడ్డి ప్రాంతంలో డబల్ టాక్స్ లు వస్తున్న విషయం పైన కూడా త్వరలో పరిష్కారం లభించనుందని, ఇప్పటికే జిహెచ్ఎంసి ఉన్నత అధికారులతో మాట్లాడినట్లు వివరించారు. జూబ్లీహిల్స్ ఎన్నికల అనంతరం అధికారులతో రివ్యూ మీటింగ్ పెట్టించి శివారు కాలనీలో వాసులకు సమస్య లు తీరుస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జలమండలి డిజిఎం రాజగోపాల్ తో బి. ఎన్. రెడ్డి నగర్ శివారు కాలనీలో వాసులకు డ్రైనేజీ లైన్ల సమస్య పరిష్కారం పై చర్చించి పలు సూచనలు చేశారు. డ్రైనేజీ నూతన లైన్ల నిర్మాణానికి ప్రతిపాదన సిద్ధం చేసి తనకు చెప్పాలని సీఎంతో మాట్లాడి నిధులు మంజూరు చేయిస్తారని వివరించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు రాగుల వెంకటేశ్వర్ రెడ్డి బానోతు సుజాత నాయక్ మాజీ కార్పొరేటర్ ముద్దగొని లక్ష్మీప్రసన్న పీసీసీ కార్యదర్శి గజ్జి భాస్కర్ యాదవ్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు మకుటం సదాశివుడు మార్కెట్ కమిటీ డైరెక్టర్ బుడ్డా సత్యనారాయణ, కాంగ్రెస్ నేతలు గణేష్ రెడ్డి విద్యా రెడ్డి వినయ్ పటేల్ ఎస్సీ సెల్ అధ్యక్షులు బోడ రాజశేఖర్ నారాయణ గౌడ్, కొత్త శ్రీధర్ గౌడ్, సాయి కిరణ్ గౌడ్ సౌభాగ్య నగర్ కాలనీ అధ్యక్షులు నందకిషోర్, ఆంజనేయులు, బృందావన్ మెడోస్ కాలనీ అధ్యక్షులు శశికాంత్, వేణు , ఏపిఆర్ క్రిస్టల్ విల్లాస్ సత్యనారాయణ, గాయత్రి నగర్ బ్యాంక్ కాలనీ అధ్యక్షులు భావన శ్రీనివాస్, మాజీ అధ్యక్షురాలు సరస్వతి, గాయత్రి నగర్ ఫేస్ 1 అధ్యక్షులు డాక్టర్ విజయ్ కుమార్, గాయత్రి నగర్ ఫేస్ – 2, అధ్యక్షులు చందు నాయక్, గాయత్రి నగర్ పేస్ –3 అధ్యక్షులు రాజు నాయక్, శ్రీనివాస కాలనీ అధ్యక్షులు చిత్తరంజన్, వెంకటేశ్వర కాలనీ అధ్యక్షులు కృష్ణ, రాంబాబు, భవాని ఎన్క్లేవ్ అధ్యక్షులు ప్రశాంత్, మహాలక్ష్మి కాలనీ అధ్యక్షులు యాదగిరి, జక్కిడి కాలనీ అధ్యక్షులు యాదిరెడ్డి, జక్కడి రాంరెడ్డి కాలనీ అధ్యక్షులు నాగేందర్, తదితరులు పాల్గొన్నారు.

# నవంబర్ 14 నుంచి ప్రపంచ బాక్సింగ్ కప్ ఫైనల్స్

### -ఫైనల్స్-2025కు ఆతిథ్యం ఇవ్వనున్న భారత్



**హైదరాబాద్, అక్టోబర్ 28 (ప్రజా జ్యోతి) :** ప్రపంచ బాక్సింగ్ కప్ ఫైనల్స్ 2025కు భారత్ ఆతిథ్యం ఇవ్వనుందని బీఎఫ్ఐ అధ్యక్షుడు అజయ్ సింగ్ మంగళవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ నవంబర్ 14 నుంచి 21 వరకు గ్రేటర్ నోయిడాలోని షహీద్ విజయ్ సింగ్ పథిక్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో ఈ మెగా ఈవెంట్ జరగనుందని తెలిపారు. మొత్తం 18 దేశాల నుంచి 140 మందికి పైగా అగ్రశ్రేణి బాక్సర్లు ఈ టోర్నమెంట్‌లో పాల్గొంటారని తెలిపారు. వీరిలో ముగ్గురు ఒలింపిక్ పతక విజేతలు ఉన్నట్లు తెలిపారు. ఈ టోర్నమెంట్‌లో 20 మంది(10 మంది పురుషులు, 10 మంది మహిళలు)తో కూడిన బలమైన జట్టుతో భారత్ బరిలోకి దిగుతోందన్నారు. ఈ జట్టుకు మాజీ ప్రపంచ చాంపియన్ నిఖత్ జరీన్(51 కిలోలు), ప్రస్తుత ప్రపంచ చాంపియన్లు జాస్మిన్ లంబోరియా(57 కిలోలు), మీనాక్షి(48 కిలోలు), రెండుసార్లు ఆసియా చాంపియన్ పూజా రాణి(80 కిలోలు) వంటి స్టార్ మహిళా బాక్సర్లు నాయకత్వం వహిస్తున్నారని తెలిపారు. పురుషుల విభాగంలో ఈ సీజన్ ప్రపంచ కప్ టోర్నీల్లో పతకాలు సాధించిన హితేష్(70 కిలోలు), అభినాష్ జమ్వాల్(65 కిలోలు) వంటి బాక్సర్లు ఉన్నారు. జాదుమణి సింగ్(50 కిలోలు), పవన్ బర్త్వాల్(55 కిలోలు), సచిన్(60 కిలోలు), సుమిత్(75 కిలోలు), లక్ష్య చాహర్(80 కిలోలు), జుగ్నూ(85కిలోలు), నవీన్ కుమార్(90కిలోలు), నరేందర్(90ంకిలోలు) వంటి ఇతర భారత బాక్సర్లు కూడా తమ సత్తా చాటడానికి సిద్ధంగా ఉన్నారని చెప్పారు. మహిళల్లో ప్రీతి(54కిలోలు), పర్వీన్(60కిలోలు), నీరజ్ ఫోగట్(65కిలోలు), అరుంధతి చౌధరి(70కిలోలు) పోటీ పడుతున్నట్లు తెలిపారు.

# జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున విస్తృత ప్రచారం చేసిన అజయ్ అహ్మద్ ఖాన్

**శేరిలింగంపల్లి, అక్టోబర్ 28 (ప్రజాజ్యోతి):** జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికలో వచ్చే నెలలో జరగనున్న రహమత్‌నగర్ డివిజన్ 102, ఎర్రగడ డివిజన్ బొర్రబంద డివిజన్‌ను ఏఐసీసీ మైనారిటీ పరిశీలకులు %డ% కాంగ్రెస్ నాయకులు సందర్శించి, భారత జాతీయ కాంగ్రెస్ తరపున పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ తరపున విస్తృత ప్రచారం చేసిన అయాజ్ అహ్మద్ ఖాన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... కాంగ్రెస్ చేసిన మంచి పనులు ప్రభుత్వ పథకాలే నవీన్ కుమార్ యాదవ్ భారీ మెజార్టీతో గెలుస్తారని ఆయన అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# పేరుమల్ల చంద్రయ్యకు... కన్నీటి వీడ్కోలు





**తలకొండపల్లి అక్టోబర్ 28 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి బిఆర్ఎస్ యువ నాయకులు పేరుమల్ల చంద్రయ్య హఠాన్మరణంపై తలకొండపల్లిలో ఒక్కసారిగా విషాదఛాయలు అలముకున్నాయి. హైదరాబాద్‌లోని కామినేని ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సోమవారం సాయంత్రం గుండెపోటుతో ఆయన హఠాన్మరణానికి గురయ్యారు. మంగళవారం వారి స్వగ్రామం తలకొండపల్లి మండల కేంద్రములో పేరుమల్ల చంద్రయ్య అంత్యక్రియలు నిర్వహించారు. అంతకుముందు బంధువులు,వామపక్ష అభిమానులు,రాజకీయ నాయకులు,స్థానికులు మండల ప్రజలు కదిలొచ్చి చంద్రయ్య పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. చంద్రయ్య అమర్ హై అంటూ నినాదాలతో తలకొండపల్లి మండల కేంద్రం అంతా మారుమ్రోగింది. అంతిమ యాత్రలో పాల్గొన్న ప్రతి హృదయం బరువెక్కింది. చంద్రయ్యతో తమకున్న అనుబంధాన్ని లోలోపలే గుర్తు చేస ుకుంటూ కళ్లు చెమరుస్తుంటే బంధువులు, స్నేహితులు,రాజకీయ నాయకులు మహిళలు కన్నీరు మున్నీరుగా ఏడుస్తూ రోదనకు గురయ్యారు. తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పీటిసి ఉప్పల వేంకటేశ్,మాజీ ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్ మరియు మాజీ జెడ్పిటిసి పద్మ నరసింహాలతో పాటు మరికొంత మంది రాజకీయ నాయకులు చంద్రయ్య పార్థివ దేహాన్ని మోస్తూ అంతిమ యాత్రలో పాల్గొన్నారు. చంద్రయ్యకు నివాళులు అర్పించిన వారిలో మాజీ ఎంపీపీలు సిఎల్ శ్రీనివాస్ యాదవ్, లక్ష్మీదేవి రఘురాములు,మాజీ సర్పంచ్ లలితజ్యోతయ్య,సింగిల్ విండో డైరెక్టర్ కటికెల శేఖర్ యదవ్,బిజెపి నాయకులు షానమోని పాండు ప్రసా ద్,నీల కంఠ పాండు,తిరుమని రవిగౌడ్, కను క వెంకటయ్య,ఎమ్మార్పీఎస్ నాయక ులు పోతుగంటి కృష్ణ,కటికెల పాండు యదవ్,రాంపూర్ మాజీ టెంపుల్ చైర్మన్ శ్రీశైలం యాదవ్, నాయకులు పద్మ అనీల్,చౌటి విజయ్ కుమార్,అంజనేయు లు,సంపత్, నరసింహ,కుమార్,గణేష్ తదితరులు ఉన్నారు.



# మాజీ ఎమ్మెల్సీ మౌలానా హాఫీజ్‌పీర్ షబ్బీర్ కుటుంబాన్ని పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి





**మహేశ్వరం, అక్టోబర్ 28, (ప్రజా జ్యోతి)** ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల జమాత్ ఉలెమా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ మౌలానా హాఫీజ్ పీర్ షబ్బీర్ కుటుంబాన్ని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరామర్శించారు. రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్‌గా పనిచేసి, ముస్లిం మైనారిటీ వర్గాల సంక్షేమం కోసం, అలాగే విద్యారంగ అభివృద్ధికి విశేష కృషి చేసిన మౌలానా హాఫీజ్ అనారోగ్య కారణాలతో ఇటీవల మరణించారు. జల్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని షహీన్‌నగర్‌లో ఉన్న హాఫీజ్ పీర్ షబ్బీర్ నివాసానికి వెళ్లి, వారి కుటుంబ సభ్యులను ముఖ్యమంత్రి పరామర్శించి సంతాపం తెలిపారు. మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి తో కలిసి జల్ పల్లి మున్సిపాలిటీలో షబ్బీర్ కుటుంబాన్ని పరామర్శించి.. నివాళి అర్పించారు. ఈకార్యక్రమ ంలో కేఎల్ఆర్ సహా మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడపొద్దు

- సిఐ నందీశ్వర్ రెడ్డి
- డ్రంక్ అండ్ డ్రైవ్ పట్ల పోలీసుల కఠిన చర్యలు
- డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పోలీసులచే పట్టుబడ్డ 175 మంది
- 170 మంది కోర్టులో హాజరు రూ.2 వేల నుంచి 6 వేలు ఫైన్



**యాచారం, అక్టోబర్ 28 (ప్రజాజ్యోతి):** మద్యం సేవించి వాహనాలు నడిపే వారి పట్ల పోలీసులు కఠినంగా వ్యవహరిస్తున్నారు. మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని సిఐ నందీశ్వర్ రెడ్డి చెప్పారు. పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పోలీసులు, ట్రాఫిక్ పోలీసుల సౌజన్యంతో డ్రంక్ అండ్ డ్రైవ్ నియంత్రణకై ప్రత్యేక దృష్టి సారించారు. మండలంలో గత కొన్ని నెలలుగా తరచుగా జరిగే రోడ్డు ప్రమాదాల నేపథ్యంలో రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించినట్లు సీఐ నందీశ్వర్ రెడ్డి చెప్పారు. అయితే యాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించిన తనిఖీల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఇప్పటివరకు 175 మంది పట్టుబడ్డారని తద్వారా వారిపై కేసులు నమోదయ్యాయని చెప్పారు. 175 మందిలో 170 మందిని కోర్టులో హాజరు పరిచామని రూ. 2 వేల నుండి 6 వేల వరకు వీరందరూ జరిమానా చెల్లించినట్లు చెప్పారు. అనంతరం వారికి కౌన్సిలింగ్ కు పంపామని చెప్పారు. కౌన్సిలింగ్లో భాగంగా ఇద్దరు వ్యక్తులకు ఒకరోజు ట్రాఫిక్ డ్యూటీ చేయాలని జడ్జి ఆదేశించినట్లు వెల్లడించారు. రోడ్డు నిబంధనలు పాటించకుండా తరచూ డ్రంక్ అండ్ డ్రైవ్ కు పాల్పడితే పోలీసులు ముమ్మందు మరిన్ని కఠిన చర్యలు తీసుకోనున్నట్లు చెప్పారు.

# సీతారాంపురం శివపంచాయతన హనుమాన్ ఆలయంలో ఆకాశదీపం వెలిగించిన జంపన ప్రతాప్, పాండు యాదవ్



**బోయిన్ పల్లి,అక్టోబర్ 28 (ప్రజా జ్యోతి):** కార్తీకమాసం పురస్కరించుకొని బోయిన్ పల్లి కంటోన్మెంట్ ఆరవ వార్డు పరిధిలోని మంగళవారం సీతారాంపురం శివపంచాయతన హనుమాన్ ఆలయంలో ఆకాశదీపం వెలిగింపు కార్యక్రమం భక్తి శ్రద్ధలతో నిర్వహించబడింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్, బోర్డు మాజీ సభ్యులు పాండు యాదవ్ పాల్గొన్నారు. ఆకాశదీపం వెలిగించిన అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు సాయిబాబా యాదవ్, విజయ్‌కుమార్, మనోహర్, శ్రీకాంత్ రెడ్డి, ప్రకాశ్ స్థానిక భక్తులు పాల్గొన్నారు.

# కార్తీక మాసం శివారాధన చేయడంతో మనసుకు ప్రశాంతత

- రావిరాల గ్రామంలో ఘనంగా కార్తీక మాస పల్లకి సేవ
- మాజీ చైర్మన్ కాంటేకార్ మధుమోహన్
- మాజీ కౌన్సిలర్ బోధ యాదగిరి రెడ్డి

**మహేశ్వరం, అక్టోబర్ 28,(ప్రజా జ్యోతి)** కార్తీక మాసం సందర్భంగా శివారాధన చేయడం ఎంతో పుణ్యఫలం అని మాజీ చైర్మన్ కాంటేకార్ మధుమోహన్,మాజీ కౌన్సిలర్ బోధ యాదగిరి రెడ్డి అన్నారు. ప్రతి సంవత్సరం రావిరాల గ్రామంలో నిర్వహించే కార్తీక మాసం పల్లకి సేవలో ఎంతోమంది భక్తులు పాల్గొని తరిస్తున్నారు కార్తీక మాసం సందర్భంగా పల్లకి ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొనడం ద్వారా మనసుకు ప్రశాంతత లభిస్తుందని కార్తిక పల్లకి సేవ కార్యక్రమం పార్ల కుల భాస్కర్ గౌడ్ నివాసంలో జరిగింది. మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపల్ రావిరాల గ్రామంలోని నిమ్మ దామోదర్ రెడ్డి, భగవద్గీతలోని కొన్ని శ్లోకాల అర్థాలను భక్తులకు వివరించారు అదేవిధంగా ఈ కార్యక్రమంలో సౌకుంట్ల నరసింహ, సౌకుంట్ల పండు, జమాల్పూర్ కిషన్ జి, సిద్ధపురం చందు గౌడ్, రాణమౌని వెంకటేష్, సోప్పరి దర్శన్, పులిమామిడి యాదయ్య పాలకుర్ల శేఖర్ గౌడ్, మహిళలు పలువురు భక్తులు పాల్గొన్నారు.



# గాలికుంటు నివారణ వ్యాధికి టీకాలు తప్పనిసరి

## మండల పరిష వైద్యాధికారి డాక్టర్ రేఖ



**యాచారం, అక్టోబర్ 28 (ప్రజాజ్యోతి):** పాడి రైతులంతా తమ పశువులకు గాలికుంట ు నివారణ వ్యాధి టీకాలు వేయించాలని మండల పశు వైద్యాధి కారి డాక్టర్ రేఖ చెప్పారు. మంగళ వారం మండల పరిధిలోని చౌదరిపల్లి గ్రామంలో 125 ఆవులకు, 62 గేదెలకు మొత్తం -187 పశువులకు గాలికొంటు నివారణ వ్యాధి టీకాలు వేశారు. పశువులకు సంక్రమించే వ్యాధులలో గాలిక ుంటు వ్యాధి ఒకటి అన్నారు. ఈ వ్యాధి రావడంతో పశువులు నీరసంగా ఉంటాయని చెప్పారు. వ్యాధి నివారణకు రైతులంతా తప్పకుండా పశువులకు టీకాలు వేయించ ాలన్నారు. టీకాలు వ్యాధి వ్యాధిని నిరోధించడంలో దోహదపడుతుందన్నారు. వ్యాధి రాకుండా నివారించడానికి ఉత్తమ మార్గం టీకాలు వేయించడమే అన్నారు. వ్యాధి నివారణకు ఉచితంగా వేస్తున్న టీకాలను సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు.

## వనస్థలిపురం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో అమరవీరుల వారోత్సవాలు



**అబ్దుల్లాపూర్ మెట్టు అక్టోబర్ 28 (ప్రజాజ్యోతి)** పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను పురస్కరించుకొని మంగళవారం వనస్థలిపురం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో వారోత్సవాలను పనమ్మా చౌరస్తా వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎల్బీనగర్ ట్రాఫిక్ ఏసిపి నవీన్ రెడ్డి విచ్చేసి విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసు అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన పోలీసు అమరవీరులకు జోహార్లు అర్పిస్తూ నినదించారు. అనంతరం ఆయన ట్రాఫిక్ నిబంధనలపై వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఎస్సైలు బొలిశెట్టి శ్రీనివాస్, యాదయ్య, ఏఎస్ఐ గోపాల్ రెడ్డి, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## మద్యం దుకాణాలకు గెజిట్ విడుదల

**- షాబాద్ మండల పరిధిలో రెండు మద్యం దుకాణాలు**

**- చేవెళ్ల మండల పరిధిలో ఖానాపూర్ లో ఒక మద్యం దుకాణం**



**చేవెళ్ల అక్టోబర్ 28(ప్రజా జ్యోతి):** నూతన మద్యం పాలసీలో భాగంగా ప్రొహిబిషన్ ఎక్సైజ్ చేవెళ్ల పరిధిలో మద్యం 3 దుకాణాలకు అప్లికేషన్ తీసుకొనుటకు గెజిట్ విడుదల అయిందని చేవెళ్ల ఎక్సైజ్ సీఐ శ్రీలత తెలిపారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ సీఐ మాట్లాడుతూ... షాబాద్ మండల పరిధిలో రెండు మద్యం దుకాణాలు నాగర్ గూడా గెజిట్ నెంబర్ ఎస్ఎస్బి 110 గౌడ సామాజిక వర్గానికి కేటాయించబడిందని, సర్దార్ నగర్ ఎస్ ఎస్ బి 111, అలాగే చేవెళ్ల మండల పరిధిలోని ఖానాపూర్ గెజిట్ నెంబర్ ఎస్ఎస్బి 107 గల మద్యం దుకాణం కేటాయించినట్లు తెలిపారు. అప్లికేషన్లు 28 వ తేదీ నుంచి 1 వ తేదీ వరకు సాయంత్రం 5 గంటల వరకు జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఆఫీస్ శంషాబాద్ నాంపల్లి అబ్కారీ భవన్ నందు దరఖాస్తులు స్వీకరిస్తారని తెలిపారు. 3 వ తేదీన రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం కొంగర కలాన్ లో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో దుకాణములు లాటరీ విధానంలో కేటాయించబడతాయన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు అప్లికేషన్లు చేసుకోవాలని సూచించారు.

## సికింద్రాబాద్ బిల్డర్స్ అసోసియేషన్ సమస్యల పరిష్కారానికి వినతి

### ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తాను ఆదం సంతోష్ కుమార్



**సికింద్రాబాద్, అక్టోబర్ 28:** సికింద్రాబాద్ బిల్డర్స్ అసోసియేషన్ తమ సమస్యలను పరిష్కరించాలంటూ వినతి పత్రం ఆదం సికింద్రాబాద్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే సంతోష్ కుమార్ ఇచ్చిన బిల్డర్ అసోసియేషన్ నాయకులు. సికింద్రాబాద్ ప్రాతం లో బిల్డర్లు ఎదుర్కొంటున్న వివిధ ఇబ్బందులను అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్, కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఆదం సంతోష్ కుమార్ వినతిపత్రం లో తమ సమస్యలు చదివి, బిల్డర్స్ ప్రతినిధులతో మాట్లాడారు. ఆయన వారి సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆదం సంతోష్ కుమార్ హామీ ఇచ్చారు. సికింద్రాబాద్ బిల్డర్స్ అసోసియేషన్ ప్రతినిధులు ఈ సందర్భంగా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# జాగృతి జనంబాట' కార్యక్రమంలో పాల్గొన్న రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగా రెడ్డి

**- అందుగుల సత్యనారాయణ**



**మహేశ్వరం, అక్టోబర్ 28, (ప్రజా జ్యోతి)** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత 'జాగృతి జనంబాట' కార్యక్రమంలో మహబూబ్ నగర్ జిల్లా పాలమూరు – రంగారెడ్డి ప్రాజెక్టులో భాగమైన ఉద్దండాపూర్ రిజర్వాయర్ సందర్శించడానికి వెళ్తున్న సందర్భంలో బెంగుళూరు హైదరాబాద్ జాతీయ రహదారి షాద్‌నగర్ వద్ద రంగారెడ్డి జిల్లా జాగృతి నియోజకవర్గ ఇంచార్జ్ సీమల రమేశ్ కురుమ, ఆద్వర్యంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగా రెడ్డి పాల్గొన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోళ శ్రీనివాస్, మైనారిటీ రాష్ట్ర అధ్యక్షుడు ముస్తపా, రాష్ట్ర బిసి విభాగం ప్రధానకార్యధర్శి రాం కోటీ, రాష్ట్ర యంబిసి అధ్యక్షుడు రాచమల్ల బాలకృష్ణ, అందుగుల సత్యనారాయణ, ఉదయ బాను షాద్‌నగర్ పట్టణ అధ్యక్షుడు మహేష్, కేశంపేట్ మండల అధ్యక్షుడు వెంకటయ్య, కొత్తూరు కుమార్ మండల అధ్యక్షుడు వీరయ్య, చౌదర్ పల్లి మండల అధ్యక్షుడు అంజీ కురమ , పరూక్ నగర్ మండల అధ్యక్షుడు మల్లేశ్, నరేందర్ గోపు వర్ష జాగృతి శ్రేణులు ,మహిళలు మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా విలేఖర్లు అడిగిన ప్రశ్నలకు జవాబుగా తెలంగాణ లో జరుగుతున్న జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల గెలుపు ఓటముల వల్ల ప్రజలకు ఒరిగేది ఏమిలేదన్నారు జాగృతి ప్రజల సమస్యలను తెలుసుకోవడానికి ఈ యాత్రను ప్రారంభించినట్లు ఆమె తెలిపారు.

# హెల్మెట్ ధరించడం భారం కాదు భద్రతకు భరోసా

**- సిఐ నందీశ్వర్ రెడ్డి**



**యాచారం, అక్టోబర్ 28 (ప్రజా జ్యోతి):** రహదారుల్లో వాహనదారుల భద్రత కోసం పోలీసులు ద్విచక్ర వాహనదారులకు కలుగజేస్తున్న అవగాహన హర్షనీయమని పలువురు ద్విచక్ర వాహనదారులు చెప్పారు. మంగళవారం సాయంత్రం యాచారంలో సిఐ నందీశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో పలు ద్విచక్ర వాహనదారులను తనిఖీ చేసి వారిలో ప్రధానంగా హెల్మెట్లు లేని వారిని గుర్తించారు. అనంతరం వారందరికీ సీఐ కౌన్సిలింగ్ ఇచ్చారు. ద్విచక్ర వాహనదారులకు ప్రయాణంలో రక్షణ కవచం హెల్మెట్ అని అలాంటి హెల్మెట్ ధరించడం భారం కాదని భద్రతకు భరోసాగా భావించాలన్నారు. హెల్మెట్ ధరించడం వల్ల ప్రమాదవశాత్తు తలకు గాయాలవ్వకుండా హెల్మెట్ భద్రత ఇస్తుందని అన్నారు. మోటార్ వాహనాల చట్టం.. 1988 ప్రకారం హెల్మెట్ ధరించడం తప్పనిసరి అన్నారు. కౌన్సిలింగ్ వెంటనే వాహనదారులంతా హెల్మెట్లను కొనుగోలు చేసి ధరించారని చెప్పారు. వాహనదారుల పట్ల పోలీసులు తీసుకుంటున్న చర్యలు అభినందనీయమని వాహనదారులు చెప్పారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల మహేశ్వరంలో ఘనంగా పోలీస్ స్మారక దినోత్సవం



**- ముఖ్యఅతిథిగా విచ్చేసిన మహేశ్వరం సిఐ వెంకటేశ్వర్లు**

**- మహేశ్వరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సంగి రమేశ్**

**మహేశ్వరం, అక్టోబర్ 28, (ప్రజా జ్యోతి)** దేశవ్యాప్తంగా పోలీసు అమరవీరులకు నివాళులు అర్పించేందుకు వారి కుటుంబాలకు మద్దతు ఇవ్వడానికి పోలీసు స్మారక దినోత్సవాన్ని (అక్టోబర్ 21 నుండి – 31) పాటిస్తున్నారు. ఈ వారోత్సవాలని పురస్కరించుకుని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మహేశ్వరం లోని ప్రిన్సిపల్ డాక్టర్ సంగి రమేశ్ ఆదేశాల మేరకు జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) విభాగం %డ% యాంటీ డ్రగ్ కమిటీ డాక్టర్ జాహెద బేగం ఆధ్వర్యాన వ్యాసరచన పోటీలను ముఖ్యఅతిథిగా విచ్చేసిన మహేశ్వరం సి. ఐ. వెంకటేశ్వర్లు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఇంతియాజుద్దీన్ ఫారూఖితో కలిసి పారంభించారు. అనంతరం మహేశ్వరం సి. ఐ. వెంకటేశ్వర్లు గారు మాట్లాడుతూ డ్రగ్స్ పై యువతకు అవగాహనను కల్పించారు. డ్రగ్స్ గురించి వాటిని వాడితే వచ్చే పరిణామాల గురించి అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. మత్తు పదార్థాల పడకుండా ఉండాలని దీనివల్ల ఆరోగ్యం పాడవుతుందని, భవిష్యత్తు అంధకారమవుతుందని, విద్యార్థులకు సందేశాన్ని అందించారు. విద్యార్థులకు నిర్వహించిన పోటీ కార్యక్రమాలలో గెలుపొందిన విద్యార్థులకు మెదటి, రెండవ మరియు మూడవ బహుమతులు ప్రకటిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో చివరగా ఎన్ ఎస్ ఎస్ పిఓ, ఏ డి సి ఇంచార్జి డాక్టర్ జాహెద మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా అవగాహనను కల్పించారు ఈ కార్యక్రమంలో ఎస్. ఐ రాఘవేంద్ర వైస్ ప్రిన్సిపల్, కో–ఆర్డినేటర్ డాక్టర్ ఇంతియాసుద్దీన్ ఫారూఖి , డాక్టర్ ఉపేంద్ర, డాక్టర్ శ్రీహరి రెడ్డి, డాక్టర్ ఫర్హత్ నాజ్నీన్, శ్రీదేవి, చిన్నోజి, నరేందర్ రెడ్డి ,కుమార్, సన్నీ, సురేష్ పాల్గొన్నారు.

# ఆటిజం పిల్లల జీవితంలోకి ప్రవేశించకముందే దాన్ని అడ్డుకోండి

## - రెస్‌ప్లైస్ ఆటిజం రీసెర్చి ఇన్‌స్టిట్యూట్ చైర్మన్ డాక్టర్ చంద్రశేఖర్




**అమీర్ పేట్,అక్టోబర్28(ప్రజాజ్యోతి) :** ఆటిస్టిక్ సమస్య ఎదుర్కొంటున్న బాలలో గట్ బ్రెయిన్ యాక్సిస్‌ను పరిష్కరించే ఒక ప్రధాన చికిత్స ఫీకల్ మైక్రోబయోటా ట్రాన్స్‌ప్లాంటేషన్ థెరపీని అందించే భారతదేశంలో మొట్టమొదటి సంస్థ రెస్ ప్లైస్ ఆటిజం రీసెర్చి ఇన్‌స్టిట్యూట్. ఆటిజం బాధితులకు అక్టోబరు 29 నుండి నవంబరు15 వరకు హైదరాబాద్‌లోని మణికొండలో రెస్ ప్లైస్ ఆటిజం రీసెర్చి ఇన్‌స్టిట్యూట్ ఉచిత అసెస్‌మెంట్ క్యాంప్‌ను నిర్వహిస్తోందని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా అమీర్ పేట్ లోని ఆదిత్య పార్క్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ వృత్తిపరంగా కార్డియాలజిస్టు అయిన డా. చంద్రశేఖర్ తొడుపునూరి ఆటిజం లేని తరాన్ని సాధించడానికి వీలుగా విషరహిత గర్భధారణకు వీలు కలిపించే లక్ష్యంతో పేగు మెదడు కు సంబంధించి శాస్త్ర సాంకేతిక రంగంలో లోతైన పరిశోధనలు సాధించేందుకు వీలుగా రె-స్ ప్లైస్ ఇన్సిస్టిట్యూట్ ను స్థాపించారన్నారు. 2015 లో జన్మించిన తన కూతురుకు ఆటిజం ఉందని తెలిసిన పిమ్మట తాను స్వయంగా చిన్నారికి పెగు (గట్) కు సంబంధించిన పలు ఇబ్బందులను గమనించడం జరిగింది. దీంతో ఆటిజంతో పాటూ పేగు (గట్) సంబంధిత పనితీరు సరిగా లేకపోవడం, అలర్జీలు రావడం చూసి చలించిపోయి సాంప్రదాయ వైద్యంలో ఈ రుగ్మతకు సంబంధించి విస్మరించబడి మూల కారణాలను వెతికే దిశగా పరిశోధనలకు స్వీకారం చుట్టారు. ఇందుకోసం హైదరాబాదులో రెస్ ప్లైస్ ఆటిజం రీసెర్చి ఇన్సిస్టిట్యూట్ ను స్థాపించారన్నారు. ఈ మూల కారణాలను వెతికే దిశగా 2017 లో ప్రారంభమైన ఈ పరిశోధనలో ప్రధానంగా ఆటిజంతో భాదపడుతున్న చిన్నారులలో పేగు (గట్) మైక్రోబియోమ్ యొక్క పాత్రను అర్థం చేసుకొనే ప్రయత్నాలు జరిగాయి. ఇలా పేగు (గట్) మైక్రోబియోమ్ కు సంబంధించిన సమస్యలకు చికిత్స అందించడం ద్వారా ఆటిజం ఉన్న చిన్నారుల యొక్క జీవన ప్రమాణాలతో పాటూ వారి యొక్క ప్రవర్తన, నడవడి లక్షణాలు ఏమైనా మార్చగలుగుతామా అన్న దిశలో ఈ పరిశోధనలు సాగాయి. ఈ పరిశోధనల ఫలితంగా రెండు ప్రధాన ఆవిష్కరణలు 1 పేగు (గట్) మైక్రోబయోమ్ మార్పిడి మరియు విషరహితమైన వ్యాధిని నియంత్రించే ప్రోటోకాల్స్ ద్వారా ఆటిజం చిన్నారులలోనే కాకుండా పెద్దలలో కూడా పేగు సంబంధింత సమస్యలకు పరిష్కారం మరియు కీమోథెరపీతో తర్వాత క్యాన్సర్ పేషెంట్లలో కూడా 2 తల్లుల గర్భదారణ సమయాలలో మరియు పర్యావరణ మార్పుల ద్వారా జననానికి ముందు ఆటిజం మరియు ఇతర బాహ్యాజన్యుపరంగా ప్రభావితమైన రుగ్మతలను నివారించడానికి ఒక ముందస్తు సాధనంగా చూడడం పై దృష్టి కేంద్రీకరించడం జరిగిందన్నారు. తద్ఫలితంగా ప్రస్థుతం డా. చంద్రశేఖర్ తొడుపునూరి ఇండియన్ కౌన్సిల్ ఫర్ మెడికల్ రీసెర్చి వారి అనుమతి పొందిన పేగు (గట్) మైక్రోబయోమ్ మార్పిడి పరిశోధనలో మొట్టమొదటి స్టూల్ బ్యాంక్ ను ఏర్పాటు చేయడం ద్వారా ఆటిజం తో పాటూ పలు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత మల్టి ఓమిక్స్ పరీక్షలు మరియు మైక్రోబియం సైన్స్ కు నేతృత్వం వహించి నిర్వహిస్తున్నారన్నారు.

# 30న జరిగే విద్యాసంస్థల బంద్ ను జయప్రదం చేయండి

## - పెండింగ్ ఫీజురీయంబర్స్‌మెంట్స్ స్కాలర్ షిప్స్ విడుదల చేయాలి

**మొయినాబాద్ అక్టోబర్ 28 (ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మున్సిపల్ పరిధిలో ముఖ్య నాయకుల సమావేశం ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి బేగరి అరుణ్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి బాయికాడి. శంకర్ హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత ఆరేళ్ల నుండి పెండింగ్ లో ఉన్న ఫీజు రీయంబర్స్ మెంట్స్,స్కాలర్ షిప్స్ విడుదల చేయకుండా కాలయాపన చేస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నాయి ప్రభుత్వాలు అన్నారు. విద్యార్థులకు బకాయిలు విడుదల చేయకపోవడంతో తమ పై చదువుల కోసం సర్టిఫికేట్స్ కోసం కళాశాల యాజమాన్యాల దగ్గరికి వెళితే ఫీజులు కడితే తప్ప సర్టిఫికెట్స్ ఇవ్వలేము అంటున్న పరిస్థితి ఉన్నది. ప్రభుత్వం ఏర్పడి 2ఏండ్లు కావొస్తున్న విద్యార్థులకు ఇవ్వాల్సిన 8వేల కోట్ల రూపాయల పైగా స్కాలర్ షిప్స్, ఫీజు రీయింబర్స్ మెంట్ ఇప్పటికీ విడుదల చేయకపోవడం సిగ్గు చేటు అన్నారు. ఒక పక్క కళాశాల యాజమాన్యాలు ప్రభుత్వం విడుదల చేయకపోతే క్లాసులు నడపాకుండా తరగతుల బహిష్కరించిన దుస్థితి నెలకొన్నది. దీని ద్వారా విద్యార్థులు తమ క్లాసులు నష్టపోతున్నారు. కళాశాలల యాజమాన్యాలు ఫీజులు కట్టమని ఒత్తిడి చేయకుండా విద్యార్థులకు సర్టిఫికెట్ ఇవ్వాలని అన్నారు. ఇంత జరుగుతున్న విద్యా వ్యవస్థ పట్ల రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేకుండా పట్టి పట్టనట్లు వ్యవహరిస్తున్నారు అన్నారు. ఒక పక్క తల్లి దండ్రులు ఫీజులు కట్టలేక ప్రభుత్వం స్కాలర్ షిప్స్ విడుదల చేయక విద్యార్థులు తమ చదువులను మధ్యలోనే ఆపివేస్తు పార్ట్ టైమ్ జాబులు చేసుకుంటున్నారు అని తెలిపారు. జిల్లాలో విద్యార్థులకు దాదాపు 750 కోట్ల రూపాయలు పెండింగ్ ఉన్నాయి. రేవంత్ రెడ్డి గారు విద్యా రంగానికి పెద్ద పీట వేస్తా అన్నారు కానీ ఆచరణలో మాత్రం శూన్యం అన్నారు. నేటికి విద్యా రంగానికి




విద్యాశాఖ మంత్రి లేకుండా ప్రభుత్వాన్ని నడుపుతున్న తీరు చూస్తే విద్యా వ్యవస్య పట్ల తమ చిత్త శుద్ధి ఉన్నదో అర్థం అవుతుంది అన్నారు. ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క దఫా దఫాలుగా విడుదల చేస్తాం ముందుగా 1200 కోట్లు విడుదల చేస్తామని చెప్పి మాట తప్పారు. మాటలే తప్ప చేతల్లో చేసిందేమీ లేదన్నారు. ప్రభుత్వ ఎప్పటికైనా స్పందించి వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో 30న జరిగే విద్యా సంస్థల బంద్ విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని కాళాశాల యాజమాన్యం ఈ బంద్ కు సహకరించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి బి. అరుణ్, జిల్లా నాయకులు వేణు, ఎస్ఎఫ్ఐ మొయినాబాద్ మండల అధ్యక్ష కార్యదర్శులు రేశ్వంత్ ,చరణ్ గౌడ్, చేవెళ్ల మండల కార్యదర్శి మాల చందు, ఎస్ఎఫ్ఐ చేవెళ్ల మండల సహాయ కార్యదర్శి మణికంఠ, మొయినాబాద్ మండల నాయకులు, విష్ణు, రవీందర్, ప్రదీప్ రెడ్డి,కాళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ పైపులైన్ పొడిగించాలని వినతి అందజేత

### వినతి అందజేసిన సిపిఎం నాయకులు

### డ్రైనేజీ దుర్వాసనతో రోగాల బారిన పడుతున్న ప్రజలు

యాచారం, అక్టోబర్ 28 (ప్రజాజ్యోతి): లక్ష్మీ నగర్ సుందరయ్య కాలనీల దగ్గర వదిలేసిన డ్రైనేజ్ పైప్ లైన్ ను తొర్రూర్ రోడ్డు వరకు వేయాలని మంగళవారం తురకయంజాల్ మున్సిపల్ కమిషనర్ కు వినతి అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మాట్లాడుతూ కమ్మగూడ మస్కత్ డైరీ ప్రగతి నగర్ రాజ రంజిత్ కాలనీ టీచర్స్ కాలనీ సాయి ప్రియ కాలనీ వెంకటేశ్వర కాలనీ చుట్టుపక్కల ఉన్న ఇంకా అనేక కాలనీలా డ్రైనేజ్ వాటర్ ను తీసుకొచ్చి వీకర్ సెక్షన్ కాలనీలైన లక్ష్మీ నగర్ సుందరయ్య నగర్ కాలనీ దగ్గర డ్రైనేజీ ని వదిలేశారని దీంతో దోమలు, పందులు డ్రైనేజ్ దుర్వాసనతో కాలనీ వాసులు అనేకమంది రోగాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సుందరయ్య కాలనీ తోపాటు ఆపిల్ అవెన్యూ కాలనీ శ్రీరంగాపురం శ్రీ శ్రీనివాస కాలనీ లక్ష్మీ నగర్ కాలనీలు డ్రైనేజీ వలన తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని అన్నారు. పైప్ లైన్ ను పొడిగించాలని అధికారులను కోరారు. లేనియెడల ప్రజలను సమీకరించి భవిష్యత్తులో పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం మున్సిపల్ కార్యదర్శి డి కిషన్ మున్సిపల్ కమిటీ సభ్యులు మండల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.




# నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం: కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 28(ప్రజా జ్యోతి)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ నియోజకవర్గానికి చెందిన ప్రజలు, కాలనీ సభ్యులు, నాయకులు, అభిమానులు పలువురు మర్యాదపూర్వకంగా కలిశారు వారు సానుకూలంగా స్పందించారు. వారు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళు తున్నామని తెలిపారు. గౌరవనీయులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టి అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు , ఎమ్మెల్యే కె.పి వివేకానంద దృష్టికి తీసుకెళ్లి వారి సహాయ సహకారాలతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

# నాగిరెడ్డిగూడ అంగన్ వాడీ కేంద్రంలో చోరీ

## రెండు సీలిండర్లు, ఓ స్టౌవ్ దొంగిలించిన వైనం

**,మొయినాబాద్,అక్టోబర్ 28 (ప్రజా జ్యోతి )** అంగన్ వాడి కేంద్రంలో గుర్తుతెలియని దుండగులు రెండు సీలిండర్లు, ఓ స్టౌన్ ను దొంగిలించిన సంఘటన మొయినాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. అంగన్ వాడి టీచర్, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మండల పరిధిలోని నాగిరెడ్డిగూడ అంగన్ వాడీ కేంద్రంకు ఉదయం 9 గంటలకు వచ్చిచూడగా సెంటర్ లో 2 రెండు సీలిండర్లు, ఓ స్టౌవ్, ఇతర వంట సామాగ్రి ఎవరో గుర్తుతెలియని దుండగులు దొంగిలించినట్లు తెలిపారు. ఈ విషయంపై మొయినాబాద్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు,

# టీకాలు వేయించుకుని వ్యాధుల నుండి రక్షించుకోవాలి

## - పశువేద్యాధికారిణి డాక్టర్ దేవిరెడ్డి



**మొయినాబాద్,అక్టోబర్ 28 (ప్రజా జ్యోతి )** సకాలంలో పశువులకు టీకాలు వేయించుకుని వ్యాధుల నుండి రక్షించుకోవాలని పశువేద్యాధికారిణి డాక్టర్ దేవిరెడ్డి అన్నారు. మండల పరిధిలోని బాకారం, నజీబ్ నగర్ గ్రామాల్లో పశువులకు గాలికుంటూ వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... పశువుల్లో గాలికుంటూ వ్యాధి పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ వ్యాధి పశువులకు సోకడం వల్ల పశువులలో ఉత్పాదక శక్తి, పునరుత్పత్తి శక్తి సామర్థ్యం తగ్గుతుందన్నారు. ఈవ్యాధి సంభవిస్తే పాడి రైతులకు ఆర్థికంగా ఎక్కువ నష్టం సంభవిస్తుందని, అందువల్ల నాలుగు నెలల వయసు దాటిన దూడలకు, పశువులకు ఏడాదికి రెండు సార్లు వ్యాధి నిరోధక టీకాలు కచ్చితంగ వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది, పాడి రైతులు పాల్గొన్నారు.

## వెంకన్నస్వామిని దర్శించుకున్న రాంప్రసాద్ గాధ స్వామి



**చేవెళ్ల అక్టోబర్ 28(ప్రజా జ్యోతి)** అయ్యప్ప స్వాముల మహా పాదయాత్రలో భాగంగా మంగళవారం ఉరెల్లా గ్రామానికి చెందిన రాంప్రసాద్ గాధ స్వామి తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించ ుచునా ్నను. ఈ సందర్భంగా రాంప్రసాద్ గాధ స్వామి మాట్లాడుతూ... వెంకన్న స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని వారు కోరారు. లోక కళ్యాణం కొరకే అయ్యప్ప స్వాముల పాదయాత్ర పరమార్థమని తెలిపారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు

# జోబ్ ఎల్ రెడ్డిపై 37 అభియోగాలు

**- అభియోగల కారణంగా డిస్మిస్ చేశామన్న సంస్థ గవర్నర్లు**

**జోబ్ ఎల్ రెడ్డిపై తీవ్రస్థాయిలో మండిపడ్డ బిబిసి బోర్డు గవర్నర్లు**



**మేడ్చల్, అక్టోబర్ 28(ప్రజా జ్యోతి):** భారత్ బైబిల్ కాలేజీ డైరెక్టర్ అలాగే జనరల్ సెక్రెటరీ జోబ్ ఎల్ రెడ్డిని భారత్ బైబిల్ కాలేజీ నుండి బహిష్కరించినట్లు ఆ బోర్డు గవర్నర్లు తెలిపారు. ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని డెబిల్పూర్ గ్రామంలో ఉన్నటువంటి భారత్ బైబిల్ కళాశాలలో ఆ సంస్థ బోర్డ్ ఆఫ్ గవర్నర్లు మంగళవారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జోబ్ ఎల్ రెడ్డి అనే వ్యక్తి 19 ఫిబ్రవరి 2025 నుండి పరిగణించదగ్గ ఎలాంటి పోస్టింగ్ ఆర్డర్లు లేకుండా భారత్ బైబిల్ కళాశాల డైరెక్టర్ అలాగే కార్యదర్శి అధికారాన్ని చట్టవిరుద్ధంగా ఉపయోగిస్తున్నారని వివరించారు. జోబ్ ఎల్ రెడ్డి అనే వ్యక్తి దుష్ప్రవర్తన, ఫోర్జరీ, నిధుల దుర్వినియోగం సహా అక్రమంగా సిబ్బందిని అలాగే విద్యార్థులను తొలగించడం వంటి అరాచకాలు చేస్తున్నారని మండిపడ్డారు. అంతేకాకుండా ఇతర చట్ట విరుద్ధ కార్యకలాపాలకు సంబంధించిన తీవ్రమైన ఆరోపణల విషయంలో జోబ్ ఎల్ రెడ్డికి మూడుసార్లు షోకాజు నోటీసులు పంపించినట్లు వారు మీడియాతో తెలిపారు. సదరు షోకజ్ నోటీసుల ప్రకారం 37 అభియోగాలు జోబ్ ఎల్ రెడ్డిపై మోపడం జరిగిందని చెప్పారు. జోబ్ ఎల్ రెడ్డి అనే వ్యక్తిపై అతను చేసిన అరాచకాలులపై స్థానిక మేడ్చల్ పోలీసు స్టేషన్ లో కేసు సైతం నమోదైనట్లు చెప్పుకొచ్చారు. జోబ్ ఎల్ రెడ్డి భరత్ బైబిల్ కళాశాల సొసైటీ యొక్క బై లాస్ ను ఉల్లంఘించి, ఫోర్జరీ చేయడంతో పాటు నిధుల మళ్లింపు చేయడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జోబ్ ఎల్ రెడ్డి బిబిసి క్యాంపస్ అధికారిక భవనాలకు తాళం వేసి విలువైన సొసైటీ భూమి పత్రాలు అలాగే ఇతర విలువైన కార్యాలయ పత్రాలను తన అదుపులో ఉంచుకున్నాడని వాపోయారు. భారత్ బైబిల్ కళాశాల ఆధ్వర్యంలో కులం, మతం భేదాలు లేకుండా పేద పిల్లలకు నాణ్యమైన విద్యను ఎన్నో సంవత్సరాలుగా అందించామని చెప్పారు. భారత్ బైబిల్ కళాశాల క్యాంపస్లో జోబ్ ఎల్ రెడ్డి ఏర్పాటు చేసినటువంటి అక్రమ భద్రతను రద్దు చేయడానికి సహాయం చేసేందుకు బీబీసీ బోర్డు గవర్నర్లు రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి, సైబరాబాద్ కమిషనర్ అవినాష్ మహంతి, మేడ్చల్ డిసిపి ఎన్ కోటిరెడ్డి, ఏసిపి శంకర్ రెడ్డి, మేడ్చల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ లకు విన్నవించుకుందామని ఉన్నారు. బీబీసీ సంస్థ చైర్మన్, డైరెక్టర్ జెడి మోసెస్ కార్యక్రమంలో ప్రశాంత్ వైస్ చైర్మన్, సామ్యూల్ జనరల్ సెక్రటరీ తదితర సభ్యులు పాల్గొన్నారు. జోబ్ ఎల్ రెడ్డిపై 37 అభియోగాలు

## విద్యుత్ సమస్యల పరిష్కారమే ధ్యేయం

**పాపిరెడ్డి నగర్ బస్తి అధ్యక్షులు చంద్రారెడ్డి, విద్యుత్ ఏ.ఈ పీరు నాయక్**



**కూకట్ పల్లి, అక్టోబర్ 28 (ప్రజా జ్యోతి) :** బస్తీ లో తలెత్తుతున్న విద్యుత్ సమస్యలపై శాశ్వత పరిష్కారం చూపడమే తన ధ్యేయం అని కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ బస్తీ అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి తెలిపారు. విద్యుత్ కోతలు, ట్రాన్స్ఫార్మర్ల వద్ద కంచె నిర్మాణాలు ఏర్పాట్లు ఇతర సమస్యలను అధిగమించేందుకు గాను విద్యుత్ ఏ. ఈ పీరు నాయక్ఆధ్వర్యంలో నిర్వహించిన బస్తి బాట కార్యక్రమంలో మంగళవారం పాపిరెడ్డి నగర్ బస్తీలో పర్యటించి సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా చంద్రారెడ్డి వారితో కలిసి బస్తీలో సమస్యలను వారికి వివరించారు. సమస్యలను తక్షణమే పరిష్కరిస్తామని ఏ. ఈ హామీనిచ్చారు. అనంతరం చంద్రారెడ్డి మాట్లాడుతూ బస్తీలోని ప్రతి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని, ఎక్కడ ఎలాంటి సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని బస్తీ వాసులకు సూచించారు. అదే విధంగా విద్యుత్ అధికారులు స్పెషల్ డ్రైవ్ పేరుతో సమస్యలు పరిష్కరించేందుకు ముందుకు రావడం పట్ల బస్తి వాసుల తరపున వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పేర్ని ధర్మారావు, సలహా దారుడు మరేళ్ల శ్రీనివాస్, అర్. తిరుపతిరెడ్డి, ప్రభాకర్, కే లత, కె యాదగిరి, శరత్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, వీరాచారి, రాజు, వెంకటేష్, శ్రీనివాస్ మేస్త్రి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## దిల్ కుష్ నగర్ లో నెలకొన్న సమస్యలను వెంటనే పూర్తి చేయిస్తా

**బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి**



**బాలానగర్, అక్టోబర్ 28 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం, బాలనగర్ డివిజన్ దిల్ కుష్ నగర్ లో పెండింగ్లో ఉన్న పనులపై స్థానిక బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి ని తన కార్యాలయంలో అసోసియేషన్ సభ్యులు కలిసి వివరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సానుకూలంగా స్పందించి త్వరలో పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దిల్కుష్ నగర్ అధ్యక్షుడు ముజీబ్ హుస్సేన్, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఖాదర్ హుస్సేన్, సభ్యులు ముక్తార్, తౌఫిక్ తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి పార్టీ తరపున ప్రచారములు కైతాపురం జితేందర్



**శేరిలింగంపల్లి, అక్టోబర్ 28 ప్రజా జ్యోతి):** జూబ్లీహిల్స్ బై ఎలక్షన్ సందర్భంగా, షేక్ పేట్ డివిజన్ పోలింగ్ కేంద్రం – 32, మహాత్మా గాంధీ నగర్ లో ఇంటింటికి వెల్లి బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి కి మద్దతుగా,కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలి అని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు కైతాపురం జితేందర్,రంగారెడ్డి అర్బన్ జిల్లా బీజేపీ మాజీ అధికార ప్రతినిధి అజిత్ సేనాపతి, షేక్ పేట్ డివిజన్ పోలింగ్ కేంద్రం – 32 బీజేపీ అధ్యక్షులు సాయి కుమార్,హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ ఉపాధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు,హఫీజ్ పేట్ డివిజన్ బీజేవైఎం ప్రధాన కార్యదర్శి బాలరాజు, షేక్ పేట్ డివిజన్ 32వ పోలింగ్ కేంద్రం బీజేపీ నాయకులు కిరణ్ , అశోక్,నాగరాజు,యాదయ్య,ఇతరులు పాల్గొన్నారు.

## త్రాగునీరు డ్రైనేజీ సమస్యలపై సమీక్షసమావేశం నిర్వహించిన పిఎసి చైర్మన్ గాంధీ

**- సమీక్షసమావేశంలో పాల్గొన్న కార్పొరేటర్**



**శేరిలింగంపల్లి,అక్టోబర్ 28 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని హైదర్ నగర్ లోని హెచ్ఎం డబ్ల్యూ ఎస్%ఽ% ఎస్ బి సర్కిల్ 4 ఆఫీస్ లో ఎండి కే అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరేఖపూడి గాంధీ సమక్షంలో త్రాగునీటి, డ్రైనేజీ సమస్యలపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో పాల్గొన్న శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ.. డివిజన్ లో డ్రైనేజి సమస్య దాదాపుగా పరిష్కరించామని, కొన్ని కాలనీల్లో,బస్తీల్లో అరకొరగా డ్రైనేజీ సమస్య ఉందని ప్రజల నుండి అనేక ఫిర్యాదులు అందుతున్నాయని తెలిపారు. పైపులు పగిలిపోయినా,ఇతర సమస్యలు తలెత్తినా వాటిని సకాలంలో మరమ్మత్తు చేయాలని అన్నారు. డ్రైనేజీ వ్యవస్థను సరిగ్గా డిజైన్ చేయడం, సరైన వాలు మరియు పైపుల వ్యాసం ఉండేలా చూసుకోవాలని సూచించారు. అలాగే డ్రైనేజీ పైప్లైన్ త్రాగునీటి పైప్లైన్ లో కలవకుండా క్రమ పద్ధతిగా వేసినట్లయితే నీటి కాలుష్య సమస్యలు తగ్గుతాయాన్ని అన్నారు. ఈ కార్యక్రమంలో సీజీఎం నారాయణ, జిఎం కృష్ణ, జిఎం హరిశంకర్, జిఎం శ్రీనివాస్ రెడ్డి, మాదాపూర్ డివిజన్ కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్, కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హామీద్ పటేల్, అల్విన్ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్ని శ్రీనివాస్, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి, బాలింగ్ గౌతమ్ గౌడ్, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, వాటర్ వర్క్స్ మేనేజర్ అభిషేక్ రెడ్డి, వాటర్ వర్క్స్ మేనేజర్ సందీప్ కుమార్ మరియు తదితర డివిజన్ల డిజీఎం లు,మేనేజర్ లు తదితరులు పాల్గొన్నారు.

## ఏవివి పురం కాలనీ సంక్షేమ సంఘం ఎన్నికలలో అధ్యక్షుడిగా పెద్దింటి సింహాద్రి, జనరల్ సెక్రెటరీగా కలమట వెంకటరావు ఘనవిజయం

**- శుభాకాంక్షలు తెలిపిన ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్**



**కూకట్ పల్లి, అక్టోబర్ 28 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలో గల ఏవివి పురం కాలనీలో జరిగిన సంక్షేమ సంఘం ఎన్నికలు జరిగాయి. ఈ స్థానిక ఎన్నికలలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా పెద్దింటి సింహాద్రి, జనరల్ సెక్రటరీగా కలమట వెంకటరావు ఘనవిజయం సాధించారు. కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి తిమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ కాలనీ అధ్యక్షుడు, జనరల్ సెక్రటరీగా గెలుపొంది జనసైనికులు కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి తిమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ ని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం బొమ్మ రెడ్డి ప్రేమ్ కుమార్ వారిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంలో ప్రేమ కుమార్ మాట్లాడుతూ"ఈ విజయం కేవలం వ్యక్తిగత గెలుపు మాత్రమే కాదు, ప్రజల విశ్వాసానికి ప్రతీక, ప్రజలతో ఎల్లప్పుడూ సన్నిహితంగా ఉంటూ వారి సమస్యలను తెలుసుకొని పరిష్కారం కోసం కృషి చేయడం ద్వారా మాత్రమే మనం నిజమైన ప్రజా సేవకులమవుతాం" అని తెలిపారు. అనంతరం విజయం సాధించిన నేతలకు శాలువాలు తో సన్మానిస్తూ భవిష్యత్తులో మరింత బలంగా ప్రజల అభ్యున్నతి కోసం కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, జనసేన నాయకులు పాల్గొని విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు.

## డీపీఐఎఫ్ఎఫ్ సలహా బోర్డు సభ్యురాలిగా సుధారెడ్డి

**హైదరాబాద్, అక్టోబర్ 28 (ప్రజా జ్యోతి) :** భారత దేశంలో అత్యంత గౌరవనీయమైన చలన చిత్రోత్సవ అవార్డు ప్రదానోత్సవంగా గుర్తింపు పొందిన దాదాసాహెబ్ ఫాల్కే అంతర్జాతీయ చలన చిత్రోత్సవం(డీపీఐఎఫ్ఎఫ్)సలహా బోర్డు సభ్యురాలిగా ప్రముఖ వ్యాపారవేత్త, సాంస్కృతిక రాయబారి, ప్రపంచ దాతృత్వవేత్త సుధా రెడ్డిని నియమించినట్లు డీపీఐఎఫ్ఎఫ్ సీఈఓ అభిషేక్ మిశ్రా మంగళవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ ఆమె చేరిక హిందూజా గ్రూప్ వైస్ ప్రెసిడెంట్ కల్నల్ పి.సి.సూద్, బరోడా మహారాణి హెచ్.హెచ్. రాధికరాజే గైక్వాడ్, వి.ఎం. సల్గావ్కార్ కార్పొరేషన్ చైర్మన్ దత్తరాజ్ సల్గావ్కార్, ఇండియన్ ఫ్యాషన్ డిజైనర్ మనీష్ మల్హోత్రా, ఇండియన్ కొరియోగ్రాఫర్ షియామక్ దావర్, దాదాసాహెబ్ ఫాల్కే ముని మనవరాలు గిరిజా ఫాల్కే మరాఠే, ఇన్ఫర్మేషన్, బ్రాడ్కాస్టింగ్ మంత్రిత్వ శాఖలో సాంస్కృతిక నిపుణుడు, మాజీ సెన్సార్ బోర్డు జ్యూరీ భావనా మర్చంట్, సినీపోలిస్ ఇండియా ఫిల్మ్ ప్రోగ్రామింగ్, డిస్ట్రిబ్యూషన్ హెడ్ మయాంక్ ష్రాఫ్, భారత ప్రభుత్వ ఇన్ఫర్మేషన్, బ్రాడ్కాస్టింగ్ మంత్రిత్వ శాఖలో క్రియేటివ్ ప్రొడ్యూసర్, మాజీ సెన్సార్ బోర్డు జ్యూరీ జ్యోతి బధేకా వంటి ప్రముఖ సలహాదారుల బృందానికి తోడుగా నిలుస్తుందని పేర్కొన్నారు.



# సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి ఉత్సవాలలో భాగంగా ప్రతి జిల్లాలో ఐక్యతా పాదయాత్రలు

## - చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి




**వికారాబాద్ ప్రతినిధి అక్టోబర్ 28(ప్రజాజ్యోతి):** సర్దార్ వల్లభాయి పటేల్ 150వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని దేశ వ్యాప్తంగా ప్రతి జిల్లాలో ఐక్యతా పాద యాత్రలు నిర్వహిస్తున్నట్లు చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్రెడ్డి తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, వికారాబాద్ జిల్లాలో నవంబర్ నెలలో 6,7 కిలో మీటర్ల మేర పాద యాత్ర నిర్వహిస్తున్నట్లు చెప్పారు. దేశ స్వాతంత్ర్యం, పునర్నిర్మాణంలో భాగస్వాములైన త్యాగమూర్తులను సర్మించుకునేందుకు ఈ ఉత్సవాలు తోడ్పడుతాయని చెప్పారు. యువతలో ఐక్యతా భావం మరింత బలోపేతం సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి ఉత్సవాలలో ఆన్లైన్లో క్విజ్, వ్యాసరచన, రీల్స్ వంటి పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. తెలంగాణ ప్రాంత ప్రజలు సర్దార్ వల్లభాయ్ పటేల్కు రుణ పడి ఉన్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. దేశ స్వాతంత్ర్యం అనంతరం నిజాం పాలనలో ఈ ప్రాంతాన్ని భారత దేశంలో విలీనం చేయడంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ పాత్ర ప్రముఖంగా ఉందన్నారు. సర్దార్ వల్లభాయ్ 150వ జయంతి ఉత్సవాలు అక్టోబర్ 6వ తేదీన ప్రారంభమయ్యాయని, నవంబర్ 25వ తేదీ వరకు కొనసాగుతాయని వివరించారు. ఈ జయంతి ఉత్సవాలలో యువతను భాగస్వామ్యం చేస్తూ భవిష్యతు తరాలకు స్ఫూర్తిదాయకంగా నిలిచేలా నిర్వహించడం జరుగుతుందని వివరించారు. కేంద్ర ప్రభుత్వ యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వ శాఖల ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో మేరా యువ భారత్, ఎన్సిసి, ఎన్ఎస్ఎస్ శాఖల ద్వారా ఈ జయంతి ఉత్సవాలను అత్యంత ప్రతిష్టాత్మకంగా ఘనంగా మునుపెన్నడూ జరగని విధంగా నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ మీడియా సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్, డిఆర్ఒ మంగీలాల్, జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారులు ఐసయ్య, సత్తార్ తదితరులు పాల్గొన్నారు.

# చిత్తడి దారులతో అవస్థలు






**బురద మాయంగా రహదారి జారిపడి గాయాల పాలవుతున్న వాహనదారులు పట్టించుకోని అధికారులు**

**బషీరాబాద్ అక్టోబర్ 28 ప్రజా జ్యోతి**
కర్ణాటక సరిహద్దు ఉన్న మారుమూల మండల కేంద్రంలో బురద మాయంగా రహదారి జారిపడి గాయాల పాలవుతున్న వాహనదారులు ఆందోళనలో మండల ప్రజలు పట్టించుకోని అధికారులు వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం బషీరాబాద్ టు కరణ్ కోట్ డబుల్ రోడ్డు 30 కోట్ల నిధులతో శంకుస్థాపనలు చేయడం జరిగింది మండల కేంద్రంలో నెల రోజుల క్రితంసేవాలాల్ విగ్రహం నుంచి పోచమ్మ గుడి వరకు సిసి రోడ్ వేస్తామని సేవాలాల్ విగ్రహం నుండి టెలిఫోన్ భవనం దగ్గర హిటాచితో రోడ్డునుతవ్వేశారు త్రవ్వేసిన దానిలో మొరం వేశారు కానీ అక్కడ పైపులైన్ లీకేజీ రోడ్ అంతా చిత్తడిగామారి వాహనదారులకు వెళ్లడానికి ఇబ్బందిగా ఏర్పడింది బురద మాయంగా మారి జారి పడి గాయాల పాలవుతున్నారు. జీవన్గి, క్యాద్గిర, గంగ్వార్ ప్రజలు తాండూర్ కి బస్సులో వెళ్లాలంటే ఇదే మార్గం నిత్యం ఎన్నో వాహనాలు తిరుగుతున్నాయి కాబట్టి ఇప్పటికైనా అధికారులు వెంటనే రోడ్డు పనులు ప్రారంభించాలని ఆ ప్రాంతంలో నిత్యం తిరిగే వాహనదారులు స్థానికులు మండల ప్రజలు కోరుతున్నారు.

# జీవనోపాధి ఇవ్వని చేపల పెంపకం!

**-పంపిణీతో చేతులు దులుపుకుంటున్నవైనం**
**-ముదిరాజ్ లకు పైసా ఆదాయము ఇవ్వని చేపలు**
**-ఏడాదిలో రెండు సార్లు అల్లాపూర్ చెరువులో చేపలను వదులుతున్న నాయకులు**

**తాండూరు అక్టోబర్ 28 ప్రజా జ్యోతి:–** చేపల పెంపకంతో ముదిరాజులకు జీవనోపాధి వస్తుందని ఆశించిన ఏమాత్రం ఫలితం లేదని మత్స్యకారుల సంఘం ఆవేదన వ్యక్తం చేస్తుంది. మంగళవారం రోజు వికారాబాద్ జిల్లా తాండూరు మండలం అల్లాపూర్ ప్రాజెక్టులో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబి వైస్ చైర్మన్ రవి గౌడ్ , మత్స్యశాఖ అధికారులు, పలువురు కాంగ్రెస్ నాయకులు స్థానిక ముదిరాజ్ సంఘం ప్రతినిధులతో చేపల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఒకే ఏడాదిలో రెండుసార్లు అల్లాపూర్ ప్రాజెక్టులో చేపల పెంపకం కోసం లక్షల్లో నిధులు వెచ్చించి చేప పిల్లలను పంపిణీ చేశారు. దీంతో కూడా ఆదాయం పొందిన దాఖలాలు లేవని విమర్శలు వినిపిస్తున్నాయి. చాపల పెంపకం కోసం ప్రభుత్వం ద్వారా లక్షల నిధులు ఖర్చు చేస్తున్న ఆదాయం మాత్రం వచ్చిన సందర్భాలు లేవని చెప్తున్నారు. పలు గ్రామాలకు చెందిన ముదిరాజు కులస్తులతో ప్రత్యేక సంఘాలను ఏర్పాటు చేసి చేపల పెంపకంతో జీవనోపాధి పొంది ఆదాయం సమకూర్చుకునే విధంగా ప్రభుత్వం ప్రణాళిక చేసిన అదంతా ఒత్తుదేననే విమర్శలు ఉన్నాయి. ఇదే ఏడాదిలో రెండుసార్లు అల్లాపూర్ ప్రాజెక్టులో చేప పిల్లలను పంపిణీ చేసిన ఫలితం లేదని ముదిరాజ్ సంఘానికి చెందిన ప్రతినిధులు విమర్శలు చేస్తున్నారు.

